నవతెలంగాణ

78వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

CELEBRATING 78TH Years Happy Independence Day

పేజీలు : 16 | రంగారెడ్డి - వికారాబాద్ | గురువారం | 15 ఆగస్టు 2024 | www.navatelangana.com

స్వాతంత్ర్య సంబురం



నేడు స్వాతంత్ర్య సంబురానికి దేశం సిద్ధమైంది. ఒక్కో వసంతాన్ని పూర్తి చేసుకుని 78 వసంతంలోకి అడుగిడుతోంది. ప్రతీ వసంతం కొత్త ఉత్తేజాన్ని ఇస్తోంది. ఈ యేడు కూడా 'హర్ ఘర్ తీరంగా' పేరుతో ప్రభుత్వం గొప్పగా వేడుకలు నిర్వహిస్తోంది. ఈ సంతోషం వెనుక ఎందరో వీరుల త్యాగం ఉంది. సుమారు 200 ఏండ్ల సుదీర్ఘ పోరాటం ఉంది. అంగ్లేయుల చెర నుంచి దేశానికి విముక్తి కల్పించే క్రమంలో ఎందరో అమరులు అయ్యారు. ఎన్నో త్యాగాలు చేశారు. చరిత్రలో నిలిచిన ఎన్నో మరపురాని ఘట్టాలు. చరిత్రలో లిఖించబడనివి మరెన్నో.. యావత్తు దేశం పోరాడి స్వాతంత్ర్యం సాధించింది. ఆ ఫలాలను నేడు దేశం సగర్వంగా అనుభవిస్తోంది. స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటోంది. ప్రపంచం ముందు మన దేశం తలెత్తుకుని నిలబడుతోంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయి.

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వార్తలు లోపలి పేజీల్లో...

- సుమారు 200 ఏండ్ల
- పాటు సుదీర్ఘ పోరాటం
- ఎందరో వీరుల త్యాగం
- వేడకలకు సర్వం సిద్ధం

ప్రజా గొంతుక నవతెలంగాణ

- నిత్యం అక్షర సమరం
- అట్టడుగు వర్గాల దీనస్థితికి అక్షర రూపం
- అన్యాయం, అనినీతిపై అక్షర యుద్ధం
- 'అనుదినం-జనస్వరం' నినాదంతో ప్రజల్లోకి..
- నవతెలంగాణ నవవసంతం

సామాన్యుడి గొంతుక.. కర్షక, కార్మికుడి హక్కుల పోరాట దీపిక..ప్రతీ అక్షరం.. ప్రజల పక్షం.. అణగారిన వర్గాల కన్నీటి గాథలే కథనం. అన్యాయం, అనినీతిపై అక్షర యుద్ధం. 'అనుదినం-జనస్వరం' నినాదం. పత్రికల ప్రస్థానంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ.. నిజాలను నిర్భయంగా చెబుతూ.. నిత్యం ప్రజల్లో విజ్ఞానం నింపుతూ.. చైతన్యం చేస్తోంది నవతెలంగాణ. పాఠకులకు నిత్యం కొత్త విషయాలకు అందిస్తూ.. అందరి మన్ననలు పొందుతున్నది. నవతెలంగాణ నవవసంతాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగిడుతోంది. నవవసంతాల నవతెలంగాణపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వార్తలు లోపలి పేజీల్లో...

ప్రజా గొంతుక నవతెలంగాణ

- నిత్యం అక్షర సమరం
- కార్మిక, కర్షకుల సమస్యలపై గళం
- అట్టడుగు వర్గాల దీన స్థితికి అక్షర రూపం
- అన్యాయం, అనినీతిపై అక్షర యుద్ధం
- చైతన్యవంతమైన సమాజం వైపు అడుగులు
- ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ముందుకు
- 'అనుదినం-జనస్వరం' నినాదంతో ప్రజల్లోకి..
- నవతెలంగాణ నవవసంతం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత జనాభా రీత్య రెండోవ స్థానంలో ఉంటుంది. ఇక్కడ స్థానిక ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి బతుకు దెరువు కోసం వచ్చిన వలస కార్మికులు ఉంటారు. ఇక్కడ కూలీ పనిచేసే వారి నుంచి ప్రపంచ దేశాల్లో గుర్తిం చబడ్డ ఐటీ కంపెనీల్లో పని చేసేశారు. విభిన్న వర్గాలకు నెలవు జిల్లా రంగారెడ్డి. ఇక్కడ రాయల్‌గా బతికే వారి కంటే.. పూటకు తిండిలేని వారి సంఖ్య ఎక్కువ. ఇక్కడి ప్రజలు బడా పెట్టుబడిదారుల చేతుల్లో దోపిడీ గురవుతుం టారు. బతుకు దెరువు కోసం వచ్చిన వలస కూలీల శ్రమను దోచుకోవడంలో ఇక్కడి పెట్టుబడిదారులు దిట్ట. ఇలాంటి విభిన్న సమస్యలపై నవతెలంగాణ ఎన్నో ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ.. అన్నివర్గాల మన్ననాలు పొందుతోంది.

కథనాలు-స్పందనాలు :

– 'మత్స్యశాఖలో అవినీతి తిమింగాలాలు' అనే శీర్షికతో నవతెలంగాణలో ప్రచురించిన కథనంతో జిల్లా యంత్రాంగం స్పందించింది. మత్స్యశాఖలో అవినితిపై రాష్ట్ర స్థాయి కమిటీ వేసి అవినీతిపై విచారణ చేపట్టి. అధికారుల అవినీతి, అక్రమాలను గుర్తించి సంబంధిత అధికారులను సస్పెండ్ చేసింది.

– ' ధాన్యం గోల్‌మాల్ ' అనే శీర్షికతో ప్రచురించిన కథనంతో సివిల్ సప్లయిస్ శాఖలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ స్పెషల్ ఎంక్వయిరీ చేయించి.. అధికారులపై చర్యలు తీసుకున్నారు.

– ' డబ్బిచ్చుకో.. అర్డర్ పుచ్చుకో ' అనే శీర్షికతో స్త్రీ-శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిపై ప్రచురించిన వార్తకు కదిలిన యంత్రాంగం హుటహుటిన మీని అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ టీచర్లుగా ఆర్డర్స్ ఇచ్చింది.

– ' వైద్యశాఖలో వసూళ్ల పర్వం ' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు ఎన్నో ఏండ్లుగా ఒకే సెక్షన్‌లో పనిచేస్తున్న అధికారులను స్థాన చలనం చేస్తూ.. అధికారిపై చర్యలు తీసుకున్నారు.

– 'భూములు రైతులవి.. పట్టాలు రియల్టరలకు', 'సర్కారు భూములు మాయం' అనే శీర్షికలతో శంకర్‌పల్లిలోని బిలదాఖల భూములపై ప్రచురించిన కథనాలకు స్పందించిన అధికారులు కొన్నింటికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు.

పీడిత వర్గాల గొంతుక నవతెలంగాణ

పీడిత, తాడిత శ్రామిక వర్గాల గొంతుకను వినిపిస్తూ అనునిత్యం పేదలకు అండగా నిలుస్తున్న నవతెలంగాణ తీరు అభినందనీయం. ప్రధాన స్రవంతి మీడియా కార్పొరేట్ శక్తుల అవసరాల కోసం పాటుపడుతున్న కాలంలో నవతెలంగాణ నోరు లేని వర్గాల పక్షపాతిగా నిలబడడం, పీడిత వర్గాలకు ఒక ఊరట. భవిష్యత్‌లో తన ప్రయాణం మరింతా ముందుకు సాగుతూ దినాదినావృద్ధి చెందాలని కోరుకుంటున్నా. జిల్లాలో మిగతా పత్రిక కంటే నవతెలంగాణ ప్రజల పక్షాన నిలబడడం వాస్తవాలను ప్రజల ముందుకు తేవడంలో ముందు ఉండటం అభినందనీయం. తన నమ్మిన విలువల ప్రయాణంలో మరో వసంతంలోకి అడుగిడుతున్న వేళ శుభాకాంక్షలు.

– కాడిగళ్ల భాస్కర్, సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

ప్రజల పత్రికగా నవతెలంగాణ

ప్రజా కోణంలో పనిచేస్తూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి కథనాల రూపంలో చేర్చడంలో నవతెలంగాణ కీలక భూమిక పోషిస్తోంది. మీడియా నైతిక విలువలు కాపాడంలో ముందు వరుసలో నవతెలంగాణ నిలుస్తోంది. భవిష్యత్‌లో కూడా ప్రభుత్వానికి ప్రజలకు వారాధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా తమ వంతు కృషి చేయాలని కోరుతున్నాం. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సంస్థకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

– పాలమాకుల జంగయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి

నార్సింగి మున్సిపాలిటీని ఆదర్శంగా చేస్తాం

- ప్రజా పాలనే మా లక్ష్యం
- పెండింగ్ పనులను పూర్తి చేస్తాం
- నవతెలంగాణ ప్రజా గొంతుక అవ్వాలి
- 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
- చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



సీఎం రేవంత్‌రెడ్డి హయంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన మా లక్ష్యమని ఆదర్శ మున్సిపాలిటీగా చేస్తామని చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవాన్ని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నవతెలంగాణకు ప్రత్యేక ఇంటార్వ్యు ఇచ్చారు.

నవతెలంగాణ-గండిపేట్

దొరల పాలనను అంతం చేసి ప్రజా పాలన రావడంతో ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామన్నారు. నగర శివారులోని నార్సింగి మున్సిపాలిటీని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సమ న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఫైనాన్షియల్ జిల్లాలోని నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందు పెడతామన్నారు. నార్సింగిలో 18 వార్డులను సమాన అభివృద్ధికి పాలకవర్గ సభ్యులను కలుపుకుని అభివృద్ధి దిశలో పెడతామన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధే మా లక్ష్యమన్నారు. ప్రధాన సమస్యలను చర్చించి నిర్మాతకమైన నిర్ణయాలతో పాటు ప్రజలకు అందేంచే సేవలను మాత్రమే తీర్మానం చేస్తామన్నారు. అధికారుల సమన్వయంతో ప్రజల కోసం ప్రజా పాలన అందిస్తామన్నారు. ప్రధాన సమస్యలైన సీసీరోడ్లు, అండర్ డ్రయినేజీ, తాగునీటి వసతితో పాటు వీధి దీపాలు, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ప్రభుత్వ శాఖలను సమన్వయం చేస్తే వాటిని బలోపేతం చేస్తామన్నారు. అన్నివర్గాల కుల సంఘాలను ఏకం చేసి వారికి కావాల్సిన సమస్యలను గుర్తిస్తామన్నారు. కుల సంఘాల భవవాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే కొన్ని వార్డుల్లో పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీలోని గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి, ఖానాపూర్, కోకాపేట్, గండిపేట్, నార్సింగి, మంచిరేవుల గ్రామాలను శర వేగంగా అభివృద్ధి చేస్తామన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నార్సింగి మున్సిపాలిటీని గ్రేటర్‌లో విలీనం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. కులాల వారిగా స్మశాన వాటికలను నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు కౌన్సిలర్ల మద్దతుతో చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్టు తెలిపారు. కమ్యూనిటీ భవనాలను, అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ భవనాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పని సరిగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కొన్ని పథకాలను అమలు జరుగుతున్నట్టు తెలిపారు. రైతు ప్రభుత్వం కావడంతో రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.5 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నట్టు తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

నిజాలను నిర్భయంగా చెప్పాలి

ప్రజల గుండె చప్పుడుగా నవతెలంగాణ పత్రిక నిజాలను నిర్భయంగా చెబుతూ అభివృద్ధిని సాధించాలన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తేస్తున్న నవతెలంగాణ పత్రిక 9 వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యం, జర్నలిస్టులకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో పేదల వైపు ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్మికుల, ఉద్యోగస్తుల, మహిళల హక్కుల కోసం నవతెలంగాణ కృషి ఆదర్శమన్నారు. విద్య, ఉపాధి, వైద్య రంగాల్లో మంచి సమాచారం ఇస్తోందని, భవిష్యత్‌లోనూ ఇదే విధంగా కొనసాగించాలన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

సమాజంలో పత్రిక పాత్ర కీలకం

సమాజంలో పత్రిక పాత్ర కీలకమైనదని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి చేర్చడంలో మీడియా ముఖ్య భూమికి పోషిస్తోంది. జనస్వరాన్ని నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో నవతెలంగాణ కృషి గొప్పది. ప్రజా గొంతుకగా నవతెలంగాణ రైతులు, కార్మికులు, పేదల ప్రజల సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో నిర్వీరామ పోరాటం చేస్తోంది. భవిష్యత్‌లో కూడా ప్రజల పక్షాన నిలబడి.. ప్రజల గొంతుకగా కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని కోరుకుంటున్నా. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సంస్థకి, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

– బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.

నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగపల్లి



నిత్యం ప్రజల పక్షాన నిలబడి, ప్రజాకోణంలో వార్తలు రాస్తున్న నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. భవిష్యత్‌లో కూడా ఇలాగే ప్రజల పక్షాన కథనాలు రాయాలి. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. కష్టనష్టాలకు కోర్చి ప్రజల కోసం పనిచేస్తున్న నవతెలంగాణ దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

అనారోగ్య బాధితునికి ఉప్పల చేయూత

నవతెలంగాణ-ఆమనగల్

నియోజకవర్గంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షకీల్ అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని ఓవైసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ బుధవారం బ్రెయిన్ సర్జరీ అయిన షకీల్ కుటుంబాన్ని పరామర్శించి షకీల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం తన ట్రస్ట్ ద్వారా రూ.15,000 లు ఆర్థికసాయం అందజేశారు. ఆపదలో ఉన్న షకీల్ కుటుంబానికి అండగా ఉంటామని ఉప్పల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహమాన్, నాయకులు రషీద్, అఖిల్, శ్రీశైలం, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



నేనున్నాను...

- కుటుంబ పెద్దలా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ భరోసా
- బడుగుల జీవితాల్లో వెలుగుల కోసం చేయూత
- విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ముందుకు
- ఇల్లు లేని వేలాది కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి చేయూత
- కరోనా కాలంలో విస్తృత సేవా కార్యక్రమాలు
- కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు
- 'నవతెలంగాణ' ఆమనగల్ ప్రతినిధితో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్



నవతెలంగాణ-ఆమగనల్

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న చందంగా తాను బాల్యం నుండే సేవ తత్పరత, పోరాట పంథాను ఎంచుకున్నారు. ప్రశ్నించే గొంతుకై ప్రగతిశీల భావాల్లో పోరాట మార్గమే సమస్యలకు పరిష్కారం అని తల్చి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య బద్ధంగా పంచాయతీ వార్డు సభ్యులుగా, సర్పంచ్‌గా, జడ్పీటీసీగా ఎన్నికై తాను పుట్టి పెరిగిన ప్రాంతంతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పదవుల్లో ఉన్న లేకున్నా తన నియోజకవర్గం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నారు. మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా మాటలను తన సేవా మార్గంగా మార్చుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అభాగ్యుల పాలిట నేనున్నా నన్ను భరోసా కల్పిస్తున్నారు. కాకితో కబురంపిన అన్నింటికీ ఇంటి పెద్ద కొడుకుల భుజం తట్టి వారిలో మనో ధైర్యం కల్పిస్తున్నారు. అనునిత్యం జననేత్రమై కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తూ, పేద వర్గాలను అన్ని విధాల అనుకుంటూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. విద్యా, వైద్యం స్వయం ఉపాధి కల్పన ద్వారానే బడుగుల జీవితాల్లో వెలుగులు నింపొచ్చనే దృఢ నిశ్చయంతో తన ట్రస్ట్ ద్వారా వేలాది మంది పేద విద్యా ర్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందింపచేస్తున్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో దాని బారినపడిన నియోజకవర్గ ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు వైద్యులు సూచించిన ఆహారం, మందులను అందజేసి వారి పాలిట అపర ధన్వంతరిగా మా రారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఉండడానికి ఇండ్లు లేని వేలాది కుటుంబాలకు పక్కా ఇండ్లను కట్టిం చారు. ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని వారికి చేయూత అందిస్తున్నారు. ఆయనే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్. ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు.



కుటుంబ నేపథ్యం..

ఉప్పల వెంకటేష్ వృత్తి వ్యాపారం (బిల్డర్), విద్యార్హత ఇంటర్మీడియట్, భార్య ఉప్పల మంజుల, కుమారులు డాక్టర్ ఉప్పల అఖిల్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ ఉప్పల అనిల్ (పీడీయాట్రీషన్), చిరునామా గ్రామం, మండలం తలకొండపల్లి, నియోజకవర్గం కల్వకుర్తి, జిల్లా రంగారెడ్డి.



రాజకీయ నేపథ్యం..

తలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 1996 నుంచి 2001 వరకు సేవలు అందించారు. అదే విధంగా 1996 నుంచి 2018 మధ్యకాలంలో మండలంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్లు, జడ్పీటీసీ తదితర ఎన్నికల్లో ప్రత్యక్ష పాత్ర పోషించి తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించుకున్నారు.

2018లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికలలో వ్యక్తిగతంగా పోటీ చేసి రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా నిలిచారు. అదేవిధంగా 13 మంది ఎంపీటీసీలకు గాను 10 మంది ఎంపీటీసీలను గెలిపించి ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సింగిల్ విండో ఎన్నికల్లో 12 మంది డైరెక్టర్లకు గాను 10 మందిని గెలిపించుకొని చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను సాధించారు.

జడ్పీ నిధులతో పలు అభివృద్ధి పనులు..

తలకొండపల్లి మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన కస్తూర్బా గాంధీ విద్యాలయం ఆధునీకరణ, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు, మండలంలోని ఆయా గ్రామాల రోడ్ల బాగుకోసం రూ.4కోట్లు మంజూరు చేయించారు. ప్రతి గ్రామంలో జడ్పీ నిధుల ద్వారా అంతర్గత మురికి కాలువలు, సీసీరోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

సేవా కార్యక్రమాలు..

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సుమారు రెండు దశాబ్దాలుగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన 17 వేల మందికి ఉచిఊ గ్యాస్ కలెక్షన్లు అందించారు.

ఇప్పటి వరకు 5 వేల మందికి పైగా నియోజకవర్గానికి చెందిన నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించగా ప్రస్తుతం వారిలో కొంతమంది ఉద్యోగాలు చేస్తుండగా మరికొంత మంది స్వంతంగా స్వయం ఉపాధి మార్గాలతో రాణిస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 600 మందికి పైగా విద్యార్థులు ట్రస్టు ద్వారా ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ లాంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.



ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోదించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయూలను ఏర్పాటు చేసి వారికి నెలనెలా సొంత ఖర్చులతో వేతనాలు అందజేశారు. గత సంవత్సరం పోలీస్ ఉద్యోగాల నియామకాలకు సిద్ధమౌతున్న వేలాది మంది నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు.

నియోజకవర్గంలో ఉండడానికి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి తన ట్రస్టు ద్వారా వెయ్యికి పైగా పక్కా ఇండ్లను నిర్మించి వారికి అండగా నిలిచారు. అదేవిధంగా తలకొండపల్లి మండలాన్ని గుడిసెలు లేని మండలంగా తీర్చిదిద్దారు. అనేక గ్రామాలలో నెలకొన్న నీటి ఎద్దడిని దష్టిలో పెట్టుకొని వందల సంఖ్యలో బోరు బావులు తవ్వించమే కాక అవసరమైన అన్ని గ్రామాలలో నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటితో వారి దాహార్తిని తీర్చుతున్నారు.

కరోనా కష్టకాలంలో..

కరోనా కష్టకాలంలో తన ట్రస్ట్ ద్వారా ఐసీఎంఆర్ గైడ్ లైన్ ప్రకారం 14,500 కరోనా కిట్లు, మందులు కల్వకుర్తి నియోజకవర్గంలో వేలాదిమందికి పంపిణీ చేశారు. లక్షకు పైగా శానిటైజర్స్ బాటిల్లు, 50 వేల కుటుంబాలకు నిత్యాసర సరుకులు అందించడం విశేషం. పేద ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం నియోజకవర్గం వ్యాప్తంగా ఉచిత మెడికల్ క్యాంపులు, బ్లడ్ క్యాంపులు నిర్వహించారు. వివిధ కారణాలతో అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం చేయూతను అందజేస్తున్నారు. తలకొండపల్లి మండల ప్రజల సౌకర్యార్థం ట్రస్ట్ ద్వారా రూ.25 లక్షలతో కొనుగోలు చేసిన అధునాతన అంబులెన్స్ వాహనాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 30 వేల మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సంవత్సరం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పదేండ్లుగా నియోజకవర్గంలో చనిపోయిన వారి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు..

కల్వకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా అనేక దేవాలయాల అభివద్ధికి ఆర్థిక సహాయం అందజేశారు. తలకొండపల్లి చౌరస్తా వద్ద పేద విద్యార్థుల సౌకర్యార్థం ట్రస్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల కోసం అధునాతన భవనం నిర్మించారు. మండల కేంద్రంలో రూ.2.50 కోట్లు వెచ్చించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణం చేసి కల్యాణ మండపం, భోజనశాల నిర్మించారు. శుభకార్యాలు జరుపుకునే పేదలకు ఉచితంగా ఇస్తున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ అమ్మ గొప్పతనాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో పదేండ్లుగా అమ్మ పాద పూజ, ఆశీర్వచన కార్యక్రమాలను కొన్ని వేల మందితో నిర్వహిస్తున్నారు.







విలాసవంతమైన నివాసాలకు కేరాఫ్ ఎస్ఎన్ఆర్ ఎలైట్

విప్రో క్యాంపస్, గోపన్‌పల్లిలో పూర్తిగా గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్ల నిర్మాణం

హైదరాబాద్ నగరం అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలు ప్రశాంత జీవనం గడపడానికి విలాసవంతమైన ప్రశాంతమైన వాతావరణంలో గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్లను నిర్మిస్తున్న ఎస్ఎన్ఆర్ రెవెన్యూ ఎలైట్ సంస్థ ప్రజల నుంచి విశేషమైన ఆదరణ పొందుతోంది. హెచ్ఎండీఏ, రేరా ఆమోదించాయి. 6.5 ఎకరాలు, 8 టవర్లు, 680 ఫ్లాట్లు, జి ప్లస్ 4 నిర్మాణాలు, క్లబ్‌హౌస్ ఏర్పాటు చేస్తున్నారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఫ్లాట్ సైజులు :

- 2బీహెచ్‌కే- 1290 ఎస్ఎఫ్‌టీ
- 3బీహెచ్‌కే- 1790 ఎస్ఎఫ్‌టీ, 1890 ఎస్ఎఫ్‌టీ

ధర :

- ఎస్ఎఫ్‌టీ రూ.6499/- ల నుంచి ప్రారంభ మొత్తం రూ.5 లక్షలు

బ్యాలెన్స్ 30 రోజులలోపు 20 శాతం మొత్తం (బుకింగ్ అమౌంట్‌తో సహా), మిగిలిన 80 శాతం రుణం లేదా నిర్మాణ పురోగతి ప్రకారం చెల్లింపు.

సౌకర్యాలు :

- 2బీహెచ్‌కే(సౌకర్యాలు, 1 కార్ పార్కింగ్) కోసం రూ.5.5 లక్షలు,
- 3బీహెచ్‌కే కోసం రూ.7.5 లక్షలు (సౌకర్యాలు అండ్ 2 కార్ పార్కింగ్)
- ఈస్ట్ ఫేసింగ్ / కార్నర్ ప్రీమియం



రూ.100/- ఒక్కో ఎస్ఎఫ్‌టీ అదనపు

- 5వ అంతస్తు నుంచి ఫ్లోర్ రైజింగ్ ఛార్జీల వైపు ప్రతి ఎస్ఎఫ్‌టీకి రూ.25/-
- లోన్ ప్రొవైడర్ : హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, పీఎన్‌బీ, ఐడీబీఐ, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
- డిసెంబర్ 2025లో అప్పగింత



ముఖ్యాంశాలు :

100 అడుగుల టోడ్ రెండు వైపులా విప్రోతో ఎదురుగా ఉంది.

1) ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు క్యూ సిటీకి చాలా సమీపంలో ఉంది.
2) అనేక అంతర్జాతీయ పాఠశాలలకు చాలా సమీపంలో ఉంది.
3) విప్రో సర్కిల్, అన్ని ఇతర పెద్దద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీల కు చేరుకోవడం కోసం కేవలం 5 నిమిషాల సమయం పడుతుంది.
4) లింగంపల్లి బస్ స్టాప్ అండ్ రైల్వే స్టేషన్ల నుంచి చేరుకోవడానికి కేవలం 10 నిమిషాల సమయం మాత్రమే పడుతుంది.
5) డీఎల్ఎఫ్‌కి 15 నిమిషాల డ్రైవ్
6) హైటెక్ సిటీకి 15 నిమిషాల డ్రైవ్
7) శంషాబాద్ విమానాశ్రయానికి 20 నిమిషాల ప్రయాణం.

విద్యా సంస్థలు :

జాతీయ అంతర్జాతీయ విద్యాసంస్థలైన గౌడియం స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ వరల్డ్ స్కూల్, డీపీఎస్, విస్టా స్కూల్, గ్లెన్‌డేల్ స్కూల్, కిరోస్ ఇంటర్నేషనల్ స్కూల్, ఓక్రిడ్జ్ మంథన్ స్కూల్, ఎన్‌సీసీ సమష్టి స్కూల్, ఐఎస్‌బీ,

ఆస్పత్రులు :

ఏదైనా జబ్బు చేస్తే సత్వర చికిత్స కోసం సిటిజన్స్ హాస్పిటల్, కాంటినెంటల్ హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్ అందుబాటులో ఉన్నాయి. విజ్ఞానవంతులైన కస్టమర్లు తమ నివాస ఇండ్ల కోసం ఎస్ఎన్ఆర్ ఎవెన్యూ ఎలైట్ వారిని సంప్రదించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

క్లబ్ హౌస్ ఫీచర్లు :

35000 ఎస్ఎఫ్‌టీ, 5 అంతస్తులు,

కలిగి ఉంది :

జీ-ఫ్లోర్-స్విమ్మింగ్ పూల్,
సూపర్ మార్కెట్, ఫలహారశాల.
1- అంతస్తు-జిమ్,
1- అంతస్తు-జిమ్, ఏరోబిక్స్, మెడిటేషన్.
2 - అంతస్తుల బాంకెట్ హాల్, డైనింగ్ హాల్, ప్యాంట్రీ.
3 - అంతస్తుల-ఇండోర్ గేమ్స్, లైబ్రరీ, సెలూన్, స్పా.
4 - అంతస్తులు-10-అతిథి బెడ్‌రూమ్‌లు, ప్రివ్యూ థియేటర్, వెయిటింగ్ లాంజ్.

హెచ్‌సీయూ, ఎన్ఐటీ మొదలైనవి అందుబాటులోనే ఉన్నాయి.



బండ్లగూడ కార్పొరేషన్‌ను ఆదర్శంగా చేస్తాం

నగరానికి ధీటుగా అభివృద్ధితో పోటీ పడుతున్న బండ్లగూడ కార్పొరేషన్‌ను ఆదర్శంగా చేస్తామని కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నవతెలంగాణకు ప్రత్యేక ఇంటార్వ్యు ఇచ్చారు.

నవతెలంగాణ-గండిపేట్



జనం కోసం నిరంతరం నవతెలంగాణ ప్రచురిస్తున్న కథనాలను బాగా ఉంటాయన్నారు. నిజాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్న నవతెలంగాణ పత్రిక యాజమాన్యం సిబ్బందికి, విలేకరులకు నవతెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక, ఉద్యోగుల గొంతుగా నిత్యం సమస్యలను వెలికి తీస్తున్న నవతెలంగాణ పత్రిక రాబోయో రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలన్నారు. నిజాలను నిర్భయంగా చెప్పడంతో నవతెలంగాణ ముందు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండగా, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ శాస్త్రీయ సమాజం వైపు నడిపిస్తోందన్నారు. పేదల గుండె చప్పుడుగా నిలుస్తుందన్నారు. ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయిందన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నట్టు తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధికి నవతెలంగాణ సహకరించాలన్నారు. కార్పొరేషన్‌లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బండ్లగూడను జిల్లాలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా చేస్తామన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.


ప్రతి నిత్యం పరిశుభ్రతపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి ప్రజాప్రతినిధులతో కలిసి అభి వృద్ధి పనులను చేస్తామన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, బం డ్లగూడ కార్పొరేషన్ పాలకవర్గ సభ్యులతో కలిసి

- ప్రజల పత్రికగా నవతెలంగాణ
- బండ్లగూడ కమిషనర్ శరత్‌చంద్ర

అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. బండ్ల గూడ కార్పొరేషన్‌లో కమ్యూనిటీ భవనాలు, పార్కులు, సీసీరోడ్డు, డ్రయినేజీ సమస్యలను పరిష్కరించుకు న్నట్టు తెలిపారు. కార్పొరేషన్‌కు కొత్త భవనం నిర్మాణం పూర్తి చేశామన్నారు. వనమహోత్సవంతో భాగంగా ప్రతి డివిజన్‌కూ మొక్కలను అందించామన్నారు. కార్పొరేటర్లు, ప్రజలను భాగస్వామ్యం చేశామన్నారు. తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల సహకారంతో కార్పొరేషన్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. చెరువులు, పార్కులు, స్కూల్స్, అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కారిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని పేదలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.


78వ స్వాతంత్ర్య దినోత్సవ &
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,
తల్లిదండ్రులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
78వ స్వాతంత్ర్య దినోత్సవ
మరియు నవతెలంగాణ
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
BRILLIANT
GRAMMAR HIGH SCHOOL
Teacher's Colony & Gandhinagar Colony - Shadnagar



78వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి
చైర్మన్, యాచారం
కారింగు యాదయ్య
వైస్ చైర్మన్, యాచారం
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
78వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎం. నాగరాజు
సిఈఓ పిఏసిఎస్
యాచారం
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.
యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా


78వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
78వ స్వాతంత్ర్య దినోత్సవ &
నవ తెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కొమిరిశెట్టి సాయిబాబా
మాజీ కార్పొరేటర్ - గచ్చిబౌలి డివిజన్
శేరిలింగంపల్లి నియోజకవర్గం



ప్రభుత్వానికి, ప్రజలకు వారధి నవతెలంగాణ దినపత్రిక

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తుందని ఎస్ఎస్ఆర్ ఎవెన్యూ ప్రయివేట్ లిమిటెడ్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పారదర్శకంగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకగా వార్తలు ప్రచురించాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిస్పక్ష పాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల ఆధరాభిమానాలు చూరగొనాలని సూచించారు. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శక్తి మేర పత్రికకు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజల బాధలు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పాఠకులకు తెలియజేస్తూ వాటికీ పరిష్కారాలు చూపడంలో ముందుండాలని ఆకాంక్షించారు.




పేదల గొంతుక నవతెలంగాణ దిన పత్రిక

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తోందని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమ్మిరిశెట్టి సాయిబాబా అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పారదర్శకంగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి వారిగొంతుకగా వార్తలు ప్రచురించాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిష్పాక్షపాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల అభిమానాలు చూరగొనాలని, ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శక్తి మేర పత్రికకు సహకారం అందిస్తామని తెలిపారు.





సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏశమళ్ళ నాగరాజు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

సైబర్ నేరస్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏ నాగరాజు అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు. నిరుద్యోగులను లక్ష్యంగా పెట్టుకొని ఉద్యోగాల పేరిట ఆన్‌లైన్ మోసాలు వర్క్ ఫ్రమ్ హోమ్ అని చెప్పి ఉద్యోగాలు ఇస్తాం అని నిరుద్యోగుల దగ్గర డబ్బులు తీసుకొని మోసాలు చేస్తున్నారని దీనిపై యువకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. యువత లక్ష్యాన్ని గొప్పగా ఎంచుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని నిరంతర సాధన ద్వారా ఏదైనా సాధించగలమని వారు తెలిపారు.

అమ్మాయిలకు ఎలాంటి సూచనలు ఇస్తారు ?

ప్రేమ పేరుతో అమ్మాయిలను ఆన్‌లైన్ ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, టెలిగ్రాఫ్, ఫేస్ బుక్, ద్వారా పరిచయాలు ఏర్పరచుకొని అమ్మాయిలను మోసాలకు గురి చేస్తున్నారు. ఎలాంటి ముఖ పరిచయం లేకున్నా ఆన్‌లైన్ ద్వారా పరిచయాలు ఏర్పరచుకొని మోసపోతున్నారు. తమ అమూల్యమైన జీవితాన్ని లక్ష్యాన్ని సాధించే దిశను మరచి తాత్కాలిక ప్రశాంతత కోసం ఇలాంటి మోసాలకు గురవుతున్నారు. వీటిపై అమ్మాయిలు ఎలాంటి సమస్య వచ్చినా 100కు డయల్ చేయాలని తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు పాటుపడాలని వారన్నారు.

యువతకు మీరిచ్చే సూచన

యువత మంచి మార్గంలో నడిచేందుకు దేశం కోసం పాటుపడి తత్వం ఉన్న నీతి నిజాయితీ గల యువతకు పోలీసులు ఎప్పుడు అండగా ఉంటారని వారు అన్నారు. కొంతమంది యువకులు చెడు మార్గంలో నడిచి తమ అమూల్యమైన జీవితాలు నష్టపోతున్నారని కేసులు ఏవైనా నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు రావు అని ఆలోచన పెట్టుకుని సరైన మార్గంలో తమ జీవితాలను నడిపించుకుని యువత శారీర దృఢత్వంపై మానసిక మనో ధైర్యంపై క్రీడారంగంపై దృష్టి పెడితే ఏకాగ్రత మానసిక ప్రశాంతత ఉంటుందని వారు తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని వారు తెలిపారు.

తల్లిదండ్రులకు మీరు ఇచ్చే సూచన

తల్లిదండ్రులు పిల్లల పరిరక్షణ తప్పక ఉండాలని వారిని నియంత్రించే ప్రధానమైన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని వారు అన్నారు. తమ పిల్లలు తప్పు చేస్తే మొదటగా గ్రహించేది తల్లిదం డ్రులు అని వారిని గ్రహించి వారికి సరైన మార్గంలో నడిపించేందుకు ఇంటి నుంచి మంచి ఆలోచన మొదలు పట్టాలని తోటి వారిని గౌరవించాలని ఆలోచన తల్లిదండ్రుల నుంచి మొదలుకావాలని వారు తెలిపారు. చిన్నప్పటి నుంచి కుటుంబాల సంబంధాలను తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని పిల్లలకు నిరంతరం చెబుతూ నిజాయితీని ఇతరులకు సహాయం చేయాలని తత్వాన్ని చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు నేర్పించాలని అప్పుడే మనం ఆశించిన విధంగా పిల్లలు తయారవుతారని వారు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్




కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ ప్రజలకు 78వ స్వాతంత్రం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని గుర్తు చేశారు. వారు చేసిన త్యాగాన్ని మరిచి పోకుండా స్మరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమౌతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా క్షేత్రంలో శిఖరం నవతెలంగాణ

- కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావ్

నవతెలంగాణ-గండిపేట్

ప్రజా క్షేత్రంలో అందరి అభిమానం పొంది శిఖరంలా ఎగిసిన పత్రిక నవతెలంగాణ అని కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావ్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని ఆయన ప్రత్యేక ఇంటార్వ్యు ఇచ్చారు. ప్రజల పక్షాన నవతెలంగాణ నిత్యం పోరాటం చేస్తుందన్నారు. 9వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల కోసం నవతెలంగాణ నిత్యం పనిచేస్తోందన్నారు. నార్సింగి మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ సేవ చేస్తున్నట్టు తెలిపారు. నార్సింగి 6వ వార్డును ఆదర్శంగా చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ, ముస్లీం బస్తీలతో పాటు బృందావన్, గోశాల, సెవన్ హిల్స్ వంటి ప్రాంతాలను శరవేగంగా అభివృద్ధి చేశామన్నారు. సీసీరోడ్డు, డ్రయినేజీ, తాగునీటి సమస్యతో పాటు శ్మశాన వాటికలు, పార్కులు, బాబు జగ్జివన్‌రావ్ భవనం ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశలో పనిచేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికీ వనమహోత్సవంలో భాగంగా మొక్కలను అందజేశామన్నారు. బృందావన్ కాలనీలో ఓపెన్ పార్కుతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేమన్నారు. కోకాపేట్ నుంచి గోశాల వెనుక వరకు బీటీరోడ్డు వేయించినట్టు తెలిపారు. నార్సింగి దళిత బస్తీలో రూ.80 లక్షలతో అభివృద్ధి పనులు, కమ్యూనిటీ భవనం పనులు చేపట్టినట్టు తెలిపారు. దశల వారీగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఇందిరమ్మ గిరిగిరి గడ్డ కాలనీలో తాగునీటి పైప్‌లైన్, విద్యుత్ స్తంభాలు, ప్రతి కాలనీ, బస్తీల్లో సీసీరోడ్డు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 90 శాతం పనులను పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.



నవతెలంగాణ పత్రిక దినదినాభివృద్ధి చెందాలి

- వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి




నవతెలంగాణ పత్రిక దినదినాభివృద్ధి చెందాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. నవతెలంగాణ పత్రికకు 9 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యాజమాన్యం, స్థానిక విలేకరులు క్రమశిక్షణతో, నిష్పాక్షపాతంగా పనిచేస్తారని కొనియాడారు. నిజాలు నిర్భయంగా రాస్తూ, ఏ ఒక్క కులానికో, వర్గానికో, పార్టీకో వంతపాడకుండా వార్తలు రాయాలని, పాఠకులకు మరింత చేరువకావాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిదిలా పత్రిక ఉంటుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, పత్రిక ఎదుగుదలకు సహకరిస్తున్న వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలుపుతూ మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.


పోరాట బిడ్డలకు నవతెలంగాణ గుండె చప్పుడు

- మాజీ ఛైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి
- 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-గండిపేట్


ప్రజల కోసం నిత్యం నవతెలంగాణ అక్షర పోరాటం చేస్తోందని, పోరాట బిడ్డలకు నవతెలంగాణ గుండె చప్పుడు అని నార్సింగి మాజీ ఛైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాగిరి అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోవత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని నవతెలంగాణతో మాట్లాడారు.. నవతెలంగాణ నిత్యం ప్రజల పక్షం ఉండాలన్నారు. ప్రజల సమస్యలను వెలికి తీసేం దుకు కృషి చేయాలన్నారు. కార్మికులకు పేదలకు గుండెచప్పుడుగా ఉంటూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో మరింతా గుర్తింపు పొందాలన్నారు. దళితులు, పేదలు, కార్మికుల పక్షాన నవతెలంగాణ ఉంటోందన్నారు. నిజాలను ప్రజలకు వివరించాలన్నారు. అక్రమణలపై ఉక్కుపాదం మోపేలా, వాటిని అరికట్టేలా కృషి చేయాలన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రతీ విషయాన్ని నవతెలంగాణ ప్రజలకు తెలియజేయడం ముందు ఉంటుందన్నారు. తొలి దళిత మహిళా ఛైర్‌పర్సన్‌గా తనకు అవకాశం వచ్చినప్పుడు తనకు అండగా ఉందన్నారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చిందన్నారు. ప్రధానంగా మహిళల కోసం ప్రత్యేక చొరవ చూపిందన్నారు. రాజకీయం, సమాజం పట్ల పూర్తిగా అవగాహన పెంచేందుకు కృషి చేసిందన్నారు. తనకు ఛైర్‌పర్సన్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధానంగా గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి గ్రామాల్లో అభివృద్ధి చేశామన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో ప్రజలకు సంక్షేమ పాలన అందించినట్టు తెలిపారు.











అనుదినం-జనసర్వం నవతెలంగాణ

- నార్సింగి వైస్ ఛైర్మన్ గోపాల విజయ్‌బాబు

నవతెలంగాణ-గండిపేట్



ప్రజల మన్ననాలు పొందుతూ అనుదినం జనసర్వంగా నవతెలంగాణ దిన పత్రిక అనునిత్యం ముందకు సాగాలని నార్సింగి వైస్ ఛైర్మెన్ గోపాల విజయ్‌బాబు అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోతవాన్ని పురష్కరిం చుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా గొంతుకగా నవతెలంగాణ రాణించాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అకాంక్షించారు. నిజాలను నిర్భయంగా రాయాలన్నారు. సమస్యలను పరిష్కరించే దిశలో అక్షర సమరం చేయాలన్నారు. నాడు ప్రజాశక్తిగా నేడు నవతెలంగాణగా ప్రజల తరపున పోరాడుతుందన్నారు. కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడుతున్న పత్రిక నవతెలంగాణ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రజా పాలన అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. నార్సింగి మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నార్సింగి మున్సిపాలిటీలోని కోకాపేట్ గ్రామం ప్రపంచ స్థాయికి ఎదిగినట్టు తెలిపారు. వైస్ ఛైర్మెన్‌గా తమకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నార్సింగి ఛైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులతో కలిసి నార్సింగ్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడాలి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ అన్నారు. నవతెలంగాణ పత్రిక 9 వ వార్సీకోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక పారధర్షకంగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుక గా వార్తలు ప్రచురించాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిస్పక్ష పాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల అభిమానం పొందాలి. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అగ్రశ్రేణి పత్రికలకు ధీటుగా నవతెలంగాణ పత్రిక ఎదగాలని, మా శక్తి మేర పత్రికకు సహాయ, సాకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజల భాధలు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పాఠకులకు తెలియజేస్తూ వాటికీ పరిష్కారాలు చూపడంలో ముందుండాలని ఆకాంక్షించారు.



నిజాలను నిర్భయంగా చెప్పాలి

- 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
- కౌన్సిలర్ కోటిగారి ఉషమ్మ

నవతెలంగాణ-గండిపేట్



నిజాలను నిర్భయంగా చేప్పేందుకు నవతెలంగాణ పత్రిక ముందంజలో ఉంటుందని నార్సింగి కౌన్సిలర్ కోటిగారి ఉషమ్మ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని నవతెలంగాణతో ముచ్చటించారు. నగరానికి ధీటుగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నార్సింగి మున్సిపాలిటీలో సమస్యలను వెలికి తీసి రాయడంలో నవతెలంగాణ ముందు ఉంటుందన్నారు. అధికారులు కదిలికలు, అవినీతి, అక్రమాలపై నిత్యం నవతెలంగాణ నిఘా పెడుతుందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తుందన్నారు. నార్సింగి మున్సిపాలిటీలోని సమస్యలను వెలికి తీసి అధికారులు దృష్టికి తీసుకెళ్లడంలో ముందు ఉంటుందన్నారు. నిరంతరం వాస్తవాలను వెలికి తీసేందుకు కృషి చేస్తోందన్నారు. యాజమాన్యం, జర్నలిస్టులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. నార్సింగి మున్సిపాలిటీ ఐటీ కారిడార్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఐటీ కంపెనీలు, ఔటర్ రింగ్ రోడ్డును దృష్టిలో పెట్టుకుని నార్సింగి మున్సిపాలిటీలోని కోకాపేట్ గ్రామంలో పైనాన్స్‌ఫియల్ జిల్లాగా ముద్ర వేసుకుందన్నారు. నార్సింగిలోని 17వ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారిస్తామన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పెద్ద ట్యాంక్‌ను ఏర్పాటు చేశామన్నారు. సీసీరోడ్డు, గోల్లబావి అభివృద్ధి, పాత వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎంలను తొలగించేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఎన్నికల కమిషనర్‌కు పిర్యాదు చేశామన్నారు. నార్సింగికి కొత్తగా తిరిగి వచ్చిన కమిషనర్ చేసిన ఘన కార్యంతోనే ఇవాళ ఇవీఎం బాక్సులు ఉండటానికి ప్రధాన కారణమన్నారు. ఈవీఎంలను ఖాళీ చేయడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడైనా ఖాళీ చేస్తే ప్రజా అవసరాల కోసం కొత్తగా భవనాన్ని ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించినట్టు తెలిపారు. వారి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. వార్డులో దాదాపు 90 శాతం పనులను పూర్తిగా చేశామన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు. 17 వార్డులో వందశాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు.

ప్రజలు మెచ్చిన విజేత సూపర్ మార్కెట్

- వినియోగదారుల్లో మంచి పేరు
- అవకాశాల కల్పనే లక్ష్యం
- రూ.2వేల కోట్ల టర్నోవర్‌కు కృషి
- వినియోగాదారులకు నాణ్యమైన సరుకులు అందజేత
- విజేత సూపర్‌మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ మురకొండ జగన్మోహన్‌రావు

కింది స్థాయి నుంచి ప్రస్థానం. ఇప్పడో ఆయన ఉన్నత శిఖరం. వేలాది మంది నిరుద్యోగులకు ఆశాకిరణం. వినియోగదారులకు ఆయనపై నమ్మకం. చిరు ఉద్యోగిగా మొదలైన ప్రస్థావన.. ఒక సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగిన ఆయన శ్రమ ఇతరులకు ఆదర్శం. 25 ఏండ్ల కాలంలో లక్షలాది మంది వినియోగదారులను సంపాదించుకున్నారు. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ.. వ్యాపార రంగంలో తమ మార్క్‌ను చాటుకున్నారు 'విజేత' సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ మురకొండ జగన్మోహన్‌రావు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నవతెలంగాణ-శేరిలింగంపల్లి





25 ఏండ్ల కింద ఒక పెద్ద రిటెయిల్ సంస్థలో స్టోర్ ఇన్‌చార్జిగా ఉద్యోగం చేశా. నెల జీతం రూ. 750తో కేరీర్ ప్రారంభించాను. ఐదేండ్ల పాటు సూపర్ మార్కెట్‌లో బిల్లింగ్ నుంచి స్టోర్ ఇన్‌ఛార్జి వరకు పనిచేశాను. చిన్నతనం నుంచి అలవడిన కష్టపడే తత్వం ఒక సంస్థను స్థాపించడానికి బలమై న కారణం అయింది. ఉద్యోగంతో ఎదుగుదల లేద న్న నిర్ణయానికి వచ్చి 1999 మార్చిలో హైదరాబాద్‌లోని చందానగర్‌లో రూ.22.50 లక్షల పె ట్టుబడితో తొలి స్టోర్‌ను ప్రారంభించాను. ఆ త ర్వాత వెనక్కి తిరిగి చూడలేదు. రిటెయిల్ రంగంలో ఉన్న తీవ్రమైన పోటీని తట్టు కుంటూ 110 స్టోర్లు, రూ. 840 కోట్ల టర్నోవర్ స్థాయికి విజేత సూపర్ మార్కెట్స్‌ను విస్తరించాను. తెలుగు రా ష్ట్రాల్లోని ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాలన్నింటి లో తమ శాఖలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందకు పోతున్నాను.

వ్యవసాయ కుటుంబం

మాది వ్యవసాయ కుటుంబం. గుంటూరు జిల్లాలోని నిమ్మగడ్డవారి పాలెం నుంచి ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చాను. అనుకోకుండా వ్యాపార వేత్తను అయ్యాను. మూడేండ్ల పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేశాను. అనంతరం ఉద్యోగం కోసం తొలుత విశాఖపట్నం వెళ్లా. అక్కడ అవకాశాలు పెద్దగా లేవని ఆర్థమై హైదరాబాద్‌కు వచ్చాను. అప్పటికే పేరున్న ఒక పెద్ద రిటెయిల్ సంస్థలో చిక్కడపల్లి స్టోర్‌లో 1993లో ఉద్యోగం వచ్చింది. ఐదేండ్లు అక్కడే పనిచేసినా పైకొస్తామనే భరోసా రాలేదు. అందుకే ఉద్యోగం వదిలేసి సొంతంగా సూపర్ మార్కెట్ వ్యాపారంలోకి అడుగుపెట్టాలని నిర్ణయిం చుకున్నా. గిరాకీ ఉండే ప్రాంతం కోసం ఆరు నెలలు అన్వేషించి చివరికి బీహెచ్‌ఈఎల్ ఉద్యోగు లు అధికంగా ఉన్న చందానగర్‌లో విజేత సూపర్ మార్కెట్ మొదటి స్టోర్‌ను ప్రారంభించాను.

దిల్‌సుఖ్‌నగర్‌లో పోటీ పరీక్షలకు సంబంధిం చిన విజేత సిరీస్ గైడ్లు షాపుల ముందు వేలాడుతూ కనిపించేవి. అలా విజేత అనే పేరు నాకు బా గా గుర్తుండిపోయింది. నాకు ఎంతో నచ్చింది కూ డా. అందుకునే మా సంస్థకు ఆ పేరునే ఎంచు కున్నాం. అలా విజేత ప్రస్థానం మొదలైంది. 2005 లో జేఎన్‌టీయూ రోడ్డులో రెండో స్టోర్ ప్రారంభించాం. 2008 నుంచి వేగంగా విస్తరించడం మొద లైంది. తాడేపల్లి గూడెంలో తాజాగా ప్రారంభించిన స్టోర్‌తో ఈ సంఖ్య 110కి చేరింది.

ఉమ్మడి జిల్లా కేంద్రాలన్నింటిలో..

విజేత టర్నోవర్ 2023-24 ఆర్థిక ఏడాదిలో రూ. 840 కోట్లకు చేరింది. వచ్చే పదేండ్లలో రూ. 2000 కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని అప్పటికి 200 స్టోర్లు ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్టోర్లు ఏర్పాటు చేయాలన్నది మా ప్రణాళిక. మా సంస్థలో ఇప్పుడు 3,500 మంది ఉద్యోగులు ఉన్నారు. పదేండ్లలో ఈ సంఖ్య ఏడు వేలకు చేరు తుంది. సరుకును శరవేగంగా గణించడం ఆఫర్లు వెల్లడించడం వంటి పనులు చేసేందుకు 'విరో' అనే కృత్రిమ మేధ సాంకేతికతతో నడిచే రోబో అ సిస్టెంట్‌ను వినియోగి స్తున్నాం. టెక్నాలజీని పూర్తి స్థాయిలో అందిపుచ్చుకుంటున్నాం.

ఎంతో పోటీ ఉన్న వ్యాపారం ఇది. ఏ మాత్రం తప్పటడుగు పడినా కోలుకోవటం కష్టం. నాణ్యమైన సరకు అందించటానికి తోడు వినియోగదార్ల అవసరాలు గుర్తించటం ఈ వ్యాపారంలో ప్రధానం. కష్టపడే తత్వం కూడా ఉండాలి. ఒక్కో రోజు 15 నుంచి 16 గంటలు పని చేయాల్సి వస్తోంది. నమ్మకమైన సిబ్బంది ఎంతో అవసరం. మా ఉద్యో గుల్లో ఎంతో మంది ఎన్నో ఏండ్లుగా ఇక్కడ పనిచే స్తున్నా వారే. ఒకసారి 'విజేత' స్టోర్‌కు వచ్చిన వినియోగదార్లు మళ్లీ మళ్లీ రావాలని అనుకుంటా రు. వారు ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తాం. దీనివల్ల వినియోగదార్లు మాకు బాగా దగ్గరవుతు న్నారు. ఊరు మారినా, ప్రాంతం మారినా విజేత సూపర్ మార్కెట్ ఎక్కడైనా ఉందా అని చూస్తు న్నారు. అంతటి బలమైన అనుబంధం వినియోగదారులతో మాకు ఏర్పడుతోంది. గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్ విక్రయాలు పెరుగుతున్నాయి. ఈ విభాగంలో లేకపోతే వెనుకబడిపోయినట్లే. అందు వలన విజేత మొబైల్ యాప్‌ను అందుబా టులోకి తీసుకువచ్చాం. ఆర్డర్ ఇచ్చిన తర్వాత ఎంతో తక్కువ సమయంలో సరుకులను 'డెలివరి' చేస్తున్నాం. ఫోన్ ద్వారా కూడా ఆర్డర్లు తీసుకుం టాం. మా సంస్థ అభివృద్ధికి కృషి చేసిన విని యోగదారులందరికీ మా ప్రత్యేక కృతజ్ఞతలు. సిబ్బందికి అభినందనలు.






స్వాతంత్ర్య దినోత్సవ, నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో రంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి విలేకరులకి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా స్వరానికి నిలువెత్తు నిదర్శనం



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రజల స్వరం వినిపించేందుకు ప్రజా గొంతుకుగా నిలబడి అంచలంచలుగా ఎదుగుతున్న నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. అంకిత భావంతో పనిచేస్తూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేకతను సాధించుకొని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిపే ప్రజా గొంతుకగా నిలిచిన నవతెలంగాణ కుటుంబానికి శుభాకాంక్షలు. అంకితభావంతో పనిచేస్తూ అహర్నిశలు నవతెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పత్రికా విలేకరులకు సిబ్బందికి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఎడి షన్‌లతో ఎదగాలని మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా ను. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు అందించేందుకు నిరంతర అభివృద్ధి చెందాలని ఈ పదవ వసంతం విజయవంతంగా గడపాలని మనసారా కోరుకుంటున్నాను.

– గడ్డం ప్రసాద్‌కుమార్, స్పీకర్.

ప్రజల పత్రిక నవతెలంగాణ



క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ పత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికో త్సవం సందర్భంగా నవతెలంగాణ సిబ్బందికి, రిపోర్టర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ముఖ్యంగా కార్మికుల అన్నగారిన వర్గాల ప్రజల కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం ఆ సమస్యల మీద పోరాటం చేస్తున్న వారికి అండగా నిలబడడంలో ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు. రాజకీయాలకతీతంగా అందరూ అభిమానించే పత్రిక నవతెలంగాణ అని ఆయన అన్నారు. ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న కేవలం ప్రజల కోసం పనిచేస్తున్న పత్రిక అని ఆయన తెలిపారు. రాబోయే రోజులలో కూడా ఈ పత్రిక మరిన్ని వాస్తవ కథనాలతో ముందుకు దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.

– ప్రకాష్‌గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, రాజేంద్రనగర్


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వంలో మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నట్టు తెలిపారు. నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

– కాలే యాదయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే, చేవెళ్ల

సమస్యలను వెలికితీసే పత్రిక నవతెలంగాణ



ప్రజల సమస్యలను వెలికితీసి, ప్రజల సమస్యలే పరమావధిగా కొనసాగుతున్న నవతెలంగాణ దిన పత్రికకు 9 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. పత్రిక రంగంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన తనదైన ముద్రవేసు కొని,ఎప్పటికి ప్రజల పక్షాన నిలుస్తూ ఎన్నో కథనాలను ప్రజలకు చేరవేస్తున్న నవతెలంగాణ పత్రిక అనేక మంది ప్రజల ఆదరాభిమానాలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

– వీర్లపల్లి శంకర్, షాద్‌నగర్, ఎమ్మెల్యే. షాద్‌నగర్

కార్మిక, కర్షక గొంతుక నవతెలంగాణ

- కార్మిక గొంతుక నవ తెలంగాణ
- అవినీతిపై అక్షర సమరం
- ప్రతీ అక్షరం ప్రజల పక్షం
- నవ వసంతాలు పూర్తి చేసుకున్న నవతెలంగాణ

కార్మిక, కర్షక గొంతుకగా సామాన్య ప్రజల తరపున నిరంతర పోరాట శక్తిగా బడుగు బలహీన వర్గాల కన్నీటి గాథలే కథనాలుగా పేదల పక్షాన నిరంతరం అనుదినం జనస్వరం నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్న నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నవతెలంగాణ-కొత్తూరు



మండలంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో నవతెలంగాణ ఎప్పుడూ ముందుంటుంది. నవతెలంగాణలో ప్రచురితమయ్యే కథనాలకు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పలు సమస్యలను పరిష్కరించింది.

- 'పట్టణానికి దూరంగా ప్రభుత్వ వైద్యం' అని శీర్షికతో ప్రచురితమైన కథనంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారానికి మంత్రి అధికారులను ఆదేశించారు.
- 'అంతా ఎంబీబీఎస్ లే' అనే కథనంతో జిల్లా వైద్య యంత్రాంగం పలువురి ఆర్ఎంపీలపై చర్యలు తీసుకుంది.
- 'కల్వర్టు ప్రాణాంతకం' అనే కథనంతో ఆర్అండ్‌బీ అధికారులు కల్వర్టుకు మరమ్మతులు చేశారు.
- 'హద్దులు వేశారు... చర్యలు మరిచారు..' అనే కథనంతో మండల రెవెన్యూ యంత్రాంగం ఓ పరిశ్రమ ఎఫ్‌టీఎల్‌ను కబ్జా చేసి నిర్మించిన ప్రహరీ గోడను జేసీబీలతో కూల్చివేశారు.
- 'ఆగిన మధ్యాహ్న భోజనం' అనే కథనంతో మండల విద్యాశాఖ స్పందించి పేద విద్యార్థులకు భోజనాన్ని అందించింది.

ఇలా అనేక సమస్యలను వెలికి తీయడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే వార్తలను నిరంతరం చేరవేస్తుంది..

నికార్సైన వార్తలకు నిదర్శనం



'నవతెలంగాణ' తన పంథాను కొనసాగిస్తూ అందరికీ చేరువైంది. ప్రచురణతో పాటు డిజిటల్ కాపీగానూ పాఠకుల ఆదరాభిమానాలను చూరగొంటోంది. నికార్సైన వార్తలకు నిలువెత్తు రూపంలా నిలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే యాజమాన్యంగా సిబ్బందే సంస్థ ముందుకెళ్తుంది. కరోనా వంటి విపత్కర సమయంలోనూ ఉద్యోగులు ఎన్నో త్యాగాల కోర్చి సంస్థను నిలబెట్టారు. సంపాదనే ధ్యేయంగా కొన్ని మీడియా సంస్థలుంటే.. 'నవతెలంగాణ' మాత్రం సమాజ శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇస్తోంది. తొమ్మిది వసంతాలు పూర్తయిన వేళ నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి పాఠకులకు ఏజెంట్లకు, పత్రికా విలేకరులకు శుభాకాంక్షలు.

- ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కొత్తూరు.

ప్రజా కోణంలో వార్తలు



ప్రజల కోసం ఉపయోగకర వార్తలు అందిస్తూ 'నవతెలంగాణ' ముందుకు వెళ్లాలని మనసారా ఆకాంక్షిస్తున్నా. పత్రికలో ప్రచురితమయ్యే ప్రతి అక్షరం ప్రజాకోణంలో ఉంటోంది. అదే పంథాను కొనసాగిస్తూ పత్రిక మరింత ఉన్నతంగా ఎదగాలని కాంక్షిస్తున్నా. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో 'నవతెలంగాణ' తన ప్రత్యేకతను చాటుతోంది. అటువంటి ఈ పత్రిక యాజమాన్యం, సిబ్బంది, పాఠకులు, ఏజెంట్లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ, కొత్తూరు.

వాస్తవానికి ప్రతిబింబం



నవతెలంగాణలో ప్రచురితమయ్యే కథనాలు వాస్తవానికి దగ్గరగా ప్రతిబింబిస్తాయి. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటుంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలను వెలికితీస్తూ సామాన్య ప్రజల పత్రికగా నవతెలంగాణ పనిచేస్తుంది. అనుదినం జనస్వరమై నవతెలంగాణ మరింతగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ పత్రికా యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు పత్రికా 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను..

- బ్యాగరి సత్తయ్య, మాజీ సర్పంచ్ గూడూరు గ్రామం, కొత్తూరు మండలం.

ప్రజల కోసం శ్రమిస్తున్న పత్రిక



ప్రజలందరి మెప్పు పొందుతూ నిత్యనూతనంగా వర్ధిల్లుతోంది. ప్రజల కోసం శ్రమిస్తున్న పత్రికల్లో ఇది ముందుంటుంది. ప్రజాశక్తి నుంచి ఉద్భవించి నవతెలంగాణగా రూపాంతరం చెందిన ఈ పత్రిక పాఠకుల మన్ననలు చూరగొంటూ ముందుకెళ్తొంది. ప్రజా సమస్యలను వెలికితీస్తూ నిష్పక్షపాత వార్తలతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతోంది. ఈ పత్రిక మరింతా ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ పత్రికా యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల పోరం మండల మాజీ అధ్యక్షులు, కొత్తూరు మండలం.

అనుదినం-జనస్వరం



అనుదినం జనస్వరంగా నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిత్యం పనిచేస్తుంది. నవ వసంతోత్సవ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి పాఠకులకు జర్నలిస్టులకు శుభాకాంక్షలు. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగివున్న పత్రిక నవతెలంగాణ. ప్రజల్లో మమేకమైందనడంలో ఎలాంటి సందేహాలకు తావులేదు. కిందిస్థాయి నుంచి మొదలు కొని పై స్థాయి అధికారుల వరకు వారు చేసే మంచి చెడులను నిర్మొహమాటంగా ప్రజల ముందుకు వెళ్లడం లో నవతెలంగాణ రాజీపడినట్టు తామింత వరకు విన్న దాఖలాలు లేవు. న్యూస్ ప్రింట్ ధరలు ఆకాశన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో ఎంతో కష్టనష్టాలను ఓర్చుకుంటూ నిబద్ధతగల పాత్రికేయ బలానికి తోడుగా ప్రజాదరణతో సమాజోద్ధరణ పత్రికగా నవతెలంగాణ నిలిచింది.

- కదాల శ్రీశైలం, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు, కొత్తూరు.

కార్మికుల పక్షం పత్రిక



ప్రజా సమస్యలను ప్రతిబింబించే పత్రిక నవ తెలంగాణ. సామాన్య, కార్మిక, కర్షక గొంతుకగా నిరంతరం పనిచేస్తుంది. ప్రతిబంధకాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పత్రిక ప్రజాగొంతుకను వినిపిస్తోంది. ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో ముందుంటోంది. మతోన్మాదానికి వ్యతిరేకంగా, ప్రజా స్వామ్య పరిరక్షణ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు నవతెలంగాణ వార్తలు ఎంతగానో దోహదపడుతు న్నాయి. పోరాట పటిమను పెంపొందించేలా వార్తలు రాస్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభతరుణాన పత్రికా జర్నలిస్టులు, సిబ్బంది, నిర్వాహకులు, పాఠకులకు సిఐటీయు రంగారెడ్డి జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు.

- బీసా సాయిబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా.

బడుగు, బలహీన వర్గాల పక్షం



బడుగు, బలహీన వర్గాల పక్షాన నిరంతరం పనిచేస్తున్న నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి నవవసంతాల శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజల గుండె చప్పుడై వర్ధిల్లుతోంది. ప్రజాశక్తి నుంచి నవతెలంగాణగా పేరుమార్చుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోంది. తన సైద్ధాంతిక ధర్మాన్ని ఆచరిస్తూనే విలువలతో కూడిన జర్నలిజానికి బాటలు వేస్తోంది. నికార్సైన వార్తలకు నిలువుటద్దంలా నిలుస్తోం ది. ప్రజా సమస్యలపై కథనాల విషయంలోనూ నిర్దిష్టమైన వైఖరీని అనుసరిస్తూ ప్రభుత్వాలకూ మార్గనిర్దేశనం చేస్తోంది.

- కోస్గి శ్రీనివాస్, కౌన్సిలర్ కొత్తూరు మున్సిపాలిటీ.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి నవతెలంగాణ దిన పత్రిక



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలకు, ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తుందని చందానగర్ మాజీ కౌన్సిలర్ జి. రవీందర్‌రావు అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పాదర్శకంగా పని చేస్తూ పేద పీడీత ప్రజల పక్షాన నిలబడి వారిగొంతుకగా పనిచేస్తోందన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిష్పక్షపాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల అభిమానం పొందాలని సూచించారు. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శక్తి మేర పత్రికకు సహకారం అందిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పాఠకులకు తెలియజేస్తూ వాటికీ పరిష్కారాలు చూపడంలో ముందుండాలని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి నవతెలంగాణ పత్రిక చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.


సామాన్య ప్రజల గొంతుక నవ తెలంగాణ

నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-షాద్‌నగర్

సామాన్య ప్రజల వార్తలను అనునిత్యం చేరవేస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎల్లవేళలా సేవలు అందిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేయాలని, పత్రిక రంగంలో ఎంతో అభివృద్ధి సాధించాలని, ఇంకా అనేక మంది ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షిస్తున్నాను.







రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం

- రుణాలను ఇప్పించేందుకు కృషి చేస్తాం
- నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
- నార్సింగి సింగిల్ విండో చైర్మెన్ తొలుకట్ట కృష్ణ

నవతెలంగాణ-గండిపేట్

రైతులను అన్ని విధాలుగా అదుకునేందుకు కృషి చేస్తామని నార్సింగి సింగిల్ విండో చైర్మెన్ తొలుకట్ట కృష్ణ తెలిపారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని నవతెలంగాణకు ప్రత్యేకంగా ఇంటార్వ్యూ ఇచ్చారు. నవతెలంగాణ రైతులకు కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రజా సంక్షేమం, రైతుల కోసం పలు విషయాన్ని వివరిస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు హయంలో రైతులు సంతోషంగా ఉండేందుకు అధిక నిధులను కేటాయిస్తోందన్నారు. రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘతన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతు బీమా, రైతు భరోసా ద్వారా రైతులకు మరింత మేలు జరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు



సబ్సీడీ ద్వారా విత్తనాలు, పరికరాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. నార్సింగి సహకార సంఘం తరపున కృషి చేస్తామన్నారు. గండిపేట్ మండలం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయం తక్కువ స్థాయిలో ఉన్న రైతులను మేలు జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా పరికరాలను, యంత్రాలను ఇచ్చిందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన రైతు భవనాన్ని రైతులకు శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించాలన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలను చేపట్టాలన్నారు.

నవతెలంగాణ
78వ స్వాతంత్ర్య దినోత్సవ & నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
పేజీలు : 12 | రంగారెడ్డి - వికారాబాద్ | గురువారం | 15 ఆగస్టు 2024 | www.navatelangana.com

అమరుల త్యాగఫలం
స్వాతంత్ర్యం



- ఎందరో వీరులు రక్తతార్పణం
- సుమారు 200 ఏండ్ల పాటు సుదీర్ఘ పోరాటం
- 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలకు సర్వం సిద్ధం
- కలెక్టరేట్లు ముస్తాబు

ఎందరో అమరుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్ర్యం. సుమారు 200 ఏండ్ల సుదీర్ఘ పోరాటమే మనకి స్వేచ్ఛ ఫలం. బిట్రీషు పాలకుల చెర నుంచి దేశం విముక్తి పొంది 78వ స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబైంది. నేడు స్వాతంత్ర్య ఫలాలను దేశ ప్రజలు గర్వంగా అనుభవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చింది. ఈ యేడు కూడా 'హర్ ఘర్ తీరంగా' పేరుతో ప్రభుత్వం గొప్పగా వేడుకలు నిర్వహిస్తోంది. నేడు స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం చేసింది. రంగారెడ్డి, వికారాబాద్ కలెక్టరేట్లు ముస్తాబు చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వార్తలు లోపలి పేజీలో...

'అనుదినం-జనస్వరం'తో
జనంలోకి...

నవతెలంగాణ నవవసంతం
కార్మిక, కర్షకుల గొంతుక
బడుగు, బలహీన వర్గాల పక్షాన అక్షర సమరం
ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని ముందుకు
వాస్తవాలకు ప్రతిబింబం
అనినీతి, అక్రమాలపై ఉక్కుపాదం






రైతు చేతిలో హలం.. కార్మికుడి సుత్తి కొడవలి నేస్తం.. వృత్తిలో నిత్యం యుద్ధం.. కాలం - కలం సాగే ప్రయాణం..పేదోడి కన్నీటి గాథలే కథనం.. మట్టి మనుషుల జీవితలే మా సిర చుక్కల తర్పణం.. వాస్తవానికి ప్రతిబింబం.. మా అక్షరం.. అణగారిన వర్గాల్లో నింపే చైతన్యం.. లక్ష్యం శాస్త్రీయ సమాజం.. అవినీతి, అక్రమాల పై ఉక్కుపాదం మనువాదంపై ధిక్కార స్వరం.. పత్రిక రంగంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం.. 'అనుదినం - జన స్వరం' నినాదం.. ఇది నవతెలంగాణ 'నవవసంత' ప్రస్థానం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వార్తలు లోపలి పేజీలో...



అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



పీడిత వర్గాల గొంతుక నవతెలంగాణ

పీడిత, తాడిత శ్రామిక వర్గాల గొంతుకను వినిపిస్తూ అనునిత్యం పేదలకు అండగా నిలుస్తున్న నవతెలంగాణ తీరు అభినందనీయం. ప్రధాన స్రవంతి మీడియా కార్పొరేట్ శక్తుల అవసరాల కోసం పాటుపడుతున్న కాలంలో నవతెలంగాణ నోరు లేని వర్గాల పక్షపాతిగా నిలబడడం, పీడిత వర్గాలకు ఒక ఊరట. భవిష్యత్‌లో తన ప్రయాణం మరింతా ముందుకు సాగుతూ దినాదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. జిల్లాలో మిగతా పత్రిక కంటే నవతెలంగాణ ప్రజల పక్షాన నిలబడడం వాస్తవాలను ప్రజల ముందుకు తేవడంలో ముందు ఉండటం అభినందనీయం. తన నమ్మిన విలువల ప్రయాణంలో మరో వసంతంలోకి అడుగిడుతున్న వేళ శుభాకాంక్షలు.

- కాడిగళ్ల భాస్కర్, సీపీఐ(ఎం)
రంగారెడ్డి జిల్లా కార్యదర్శి



ప్రజల పత్రికగా నవతెలంగాణ

ప్రజా కోణంలో పనిచేస్తూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి కథనాల రూపంలో చేర్చడంలో నవతెలంగాణ కీలక భూమిక పోషిస్తోంది. మీడియా నైతిక విలువలు కాపాడంలో ముందు వరుసలో నవతెలంగాణ నిలుస్తోంది. భవిష్యత్‌లో కూడా ప్రభుత్వానికి ప్రజలకు వారాధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా తమ వంతు కృషి చేయాలని కోరుతున్నాం. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సంస్థకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

- పాలమాకుల జంగయ్య,
సీపీఐ జిల్లా కార్యదర్శి



నిఖర్సైన పత్రిక

ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండ కథనాలు ప్రచురిస్తూ నిఖర్సైన పత్రికగా నవతెలంగాణ పత్రిక ముందుకెళ్లుతుంది. ప్రజల పక్షపాతిగా ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకోవడంలో ముందంజలో ఉంటుంది. ఇదే ఒరవడితో భవిష్యత్‌లో నాణ్యమైన వార్తలను ప్రజలకు అందించాలని కోరు కుంటున్నా. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సం దర్భంగా నవతెలంగాణ సంస్థకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

- చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్
రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



కథనాలో వివరాలతో పాటు స్పష్టత ఉంటుంది

ప్రజా కోణంలో వార్తలు రాస్తున్న నవతెలంగాణలో కథనాలు వివర్ణత్మకంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సీజనల్ వారిగా సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కథనాలు ప్రచురిస్తూ రైతులకు అవగాహన కల్పించడంలో నవతెలంగాణ ముఖ్య భూమిక పోషిస్తుంది. భవిష్యత్ కూడా ఎప్పటికప్పుడు వ్యవసాయం రంగంలో వస్తున్న మెలుకువలు, పంట చేలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్తలు ప్రచురించాలని కోరుతున్నాం. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

- ఎస్. గీతారెడ్డి రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజల పత్రికగా నవతెలంగాణ



నవతెలంగాణ పత్రిక ప్రజా కోణంలో పనిచేస్తూ.. ప్రజాస్వామ్యంలో నిజాయితీగా.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న దానిలో నవతెలంగాణ ముందు వరుసలో నడుస్తోంది. భవిష్యత్‌లో కూడా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా తమ వంతు కృషి చేయాలని కోరుతున్నాం. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సంస్థకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.


- శశాంక (ఐఎఎస్), రంగారెడ్డి జిల్లా కలెక్టర్

కథనాల్లో వాస్తవాలు కీలకం



పత్రికలు ప్రచురించే ప్రతి వార్తలో వాస్తవాలు కీలకం. వాస్తవాలను ప్రామాణికంగా తీసుకుని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేలా.. సమస్య తీవ్రతను గుర్తించి పరిష్కరించే విధంగా ఉండాలి. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సిబ్బందికి ప్రత్యేక శుభాకంక్షాలు

- వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యాశాఖ అధికారి



వాస్తవ కోణంలో కథనాలు ఉంటాయి



నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైయ్యే వార్త కథనాలు వాస్తవ కోణంలో ఉంటాయి. వాస్తలు ప్రచురించినప్పుడే పత్రికపై పాఠకులకు విశ్వాసం పెరుగుతుంది. పత్రికకు గుర్తింపు ఉంటుంది. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.

- సుశీందర్ రావు, విద్యాశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా





శాంతి భద్రతలే ప్రథమ కర్తవ్యం



- పోలీసులకు నిజం చెప్పి న్యాయం పొందాలి
- మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు
- ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు
- డయల్ 100, ఫిర్యాదుల బాక్స్‌లను ఉపయోగించుకోవాలి
- మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతర నిఘా
- తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని శాంతి భద్రతలు కాపాడేందుకు నిరంతరం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోలీసు స్టేషన్లలో వచ్చిన ఫిర్యాదులకు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల్లో మూడ నమ్మకాలపై, బాల్యవివాహాలు, ఆత్మహత్యలు తదితర అంశాలపై కళాజాత బృందలచే ప్రజలకు చైతన్యం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు నిజం చెప్పి పోలీసులతో న్యాయం పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనాలు పాటించాలని ప్రజలకు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డుపై చిరు వ్యాపారులు ప్రయాణికులకు వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందులు తలెత్తకండా తోపుడు బండ్లు పెట్టుకోవాలని సూచించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌ను రెంట్‌కు ఇవ్వడంతో షాపింగ్ చేసేందుకు వచ్చిన వారు రోడ్లపైనే తమ వాహనాలను నిలుపడంతో ప్రధాన చౌరస్తాల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పాడుతుందన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ వాహనాల కోసం సెల్లార్‌లలో పార్కింగ్ ఏర్పాటు చేసుకోని పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులకు సహాకరించాలన్నారు. పట్టణంలో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. పరిసరా ప్రాంతాల్లో అనుమానం వచ్చిన వస్తువులపై, వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమాచారం ఇచ్చిన వ్యక్తులను గొప్యంగా ఉంచుతామని తెలిపారు.

పట్టణంలో మట్కా,పేకాటపై ఉక్కుపాదం

పట్టణంలో మట్కా, పేకాటపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. మట్కా,పేకాటపై ప్రజలు తమ జీవితాలను బలి చేసుకోవద్దని సూచించారు. మట్కా నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

పట్టణంలో శాంతి భద్రత పరీరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. పట్టణంలోని పరిసరా ప్రాంతాల్లో సిమెంట్ కంపెనీలు నాపరాతి సుద్ద గనులు ఉండడంతో భారీ సంఖ్యలో ఇతర జిల్లాల నుండి,రాష్ట్రాల నుంచి ప్రజలు బ్రతుకు తెరువు కోసం తాండూరుకు వస్తున్నారన్నారు. అందుకోసం పట్టణం లక్షల మందితో కూడి నిరంతరం రద్దీగా ఉంటుందన్నారు. కాబట్టి శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు.

డయల్ 100ఫోన్,ఫిర్యాదుల బాక్స్ ను ఉపయోగించుకోవాలి

ప్రజలు తమ సమస్యలు తెలిపేందుకు, అసాంఘిక కార్యకలాపాలు,అనుమానిత వ్యక్తులు, వస్తువుల సమాచారం తెలిపేందుకు డయల్ 100 ఫోన్ సౌకర్యాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.మహిళల రక్షణ కోసం జిల్లాల్లో పది షీ టీమ్స్‌లు పనిచేస్తున్నాయన్నారు.

సంపూర్ణ జీవితానికి నోటి శుభ్రత చాలా అవసరం

- దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే 6 జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి
- రోజుకు రెండు సార్లు పండ్లు తోమండి
- ఎస్‌వీ డెంటల్ కేర్ ఆస్పత్రి డాక్టర్ సేజల్






నవతెలంగాణ-తాండూరు

దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆరు జాగ్రత్తలు పాటించాలని తాండూర్‌లోని ఎస్ వీ డెంటల్ కేర్ ఆస్పత్రి డాక్టర్ సేజల్ సూచించారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంపూర్ణ జీవితానికి దంతాలు శుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరం అన్నారు. దంతాలు శుభ్రంగా ఉంచుకునేందుకు సలహాలు సూచనలు చేశారు. దంతాల రంగు మారుతుంటే మీ నోరు దుర్వాసన వస్తోందంటే దంత సమస్య ఏర్పడుతుందని తెలుసుకోవాలన్నారు. మీ నోరు శుభ్రంగా ఉండాలంటే దంతాలు పరిశుభ్రంగా డెంటల్ హైజిన్ వాడటం అత్యవసరం అన్నారు. లేదంటే పళ్లు పుచ్చిపోవటం, నోరు వాసన రావటం, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవటం వంటి సమస్యలు వేధిస్తాయన్నారు. మీ దంతాలు ఆరోగ్యంగా ఉంటే మీరు ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క అన్నారు. ఎందుకంటే మనం తినే ఆహారమంతా నోటి నుంచే పోతుంది కనుక, నోరు శుభ్రంగా ఉండటం తప్పనిసరి అన్నారు. నోరు శుభ్రంగా లేకపోతే ఎన్నో ఇతర అనారోగ్యాలు చుట్టుముడతాయని గతంలో జరిగిన పలు పరిశోధనల్లో రుజువైంది అన్నారు. చిగుళ్ల నొప్పి, పంటి నొప్పి, పళ్ల నుంచి రక్తం కారటం, పళ్లు పుచ్చుపట్టిపోవటం వంటివి అయితే ఆ పంటి నొప్పిని భరించటమే కాదు ఒకవేళ ఆ దంతం తీసేయాల్సి వస్తే నలుగురిలో వెళ్లేందుకు ఇబ్బందిగా ఫీల్ అవుతారు అన్నారు. వీటన్నిటికీ విరుగుడు ఓరల్ హైజీన్, డెంటల్ హైజీన్ అని తెలిపారు. కనీసం 1-2 నిమిషాలపాటు చక్కగా బ్రష్ చేయాలన్నారు.దంతాలే కాదు చిగుళ్లు ముఖ్యమే అన్నారు. తరచూ చిగుళ్లు చీల్చుకుని రక్తం కారుతుంటే జాగ్రత్త పడాలని అన్నారు. దంతాలు ఆహారం తినేందుకు మాత్రమే, ఆహారం నమిలి తినేందుకు మాత్రమే దంతాలను వాడాలన్నారు. ఓపనర్‌గా, ప్యాకేజింగ్ టేపు తీసేందుకు, బట్టలు కుట్టేప్పుడు దారం తెంచేందుకు, నట్స్ పగలగొట్టేందుకు మీ దంతాలను ఉపయోగించకూడదన్నారు. ఫ్లోరైడ్ బెనిఫిట్స్ కొనే టూత్ పేస్టులు, మౌత్ వాషుల్లో ఎటువంటి పదార్థాలున్నాయో చెక్ చేసుకోవాలన్నారు. అవసరం అయితే వైద్యులను సంప్రదించాలన్నారు.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతం









- శ్రీరాముడు స్వయంగా ప్రతిష్టించిన శివలింగం
- పాము ఆకారంలో రెండుగా చీలిన పెద్ద బండరాయి
- సంవత్సరంలో రెండుసార్లు ఉత్సవాల ప్రతి పౌర్ణమికి గిరిప్రదక్షిణ



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతం (పాంబండ) శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఘన చరిత్ర ఉంది. ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి పౌర్ణమికి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ప్రతి అమావాస్యకు చుట్టూ పక్కల జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

స్థల పురాణం

కుల్కచర్ల మండల కేంద్రానికి 2 కిలోమీటర్ల దూరంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్య శైవ క్షేత్రం "పాంబండ రామలింగేశ్వరాలయం. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సాక్షాత్తూ శ్రీరాముడే లింగాన్ని ప్రతిష్టించి, పూజలు నిర్వ హించారని అందుకే ఇక్కడ శివుడిని రామలింగేశ్వరుడని పిలుస్తారని స్థల పురాణం చెబుతుంది. త్రేతాయుగంలో రావణ సంహారం అనంతరం తిరిగి వస్తున్న నేపథ్యంలో విముక్తి కోసం కోటి లింగాలను స్థాపించాలని శ్రీరాముడికి మహర్షులు సూచిస్తారు. అందులో భాగంగానే ఆయన స్వయంగా లింగాన్ని స్థాపించి పూజలు నిర్వహించాడు. అలా ఆ విధంగా ఏర్పడిన ఈ దేవాలయం ప్రస్తుతం శ్రీ రామలింగేశ్వరుడిగా పిలవబడుతోంది. ఈ ఆలయా నికి పక్కనే రామలక్ష్మణుల దేవాలయం కూడా వుంది. బండరాయి పాము ఆకారంలో ఉండటం వల్లే దీనికి పాంబండ అనే పేరొచ్చింది. మొదట్లో ఇది పెద్ద ఏకశిలగానే వుండేది కానీ కాలక్రమంలో రెండుగా చీలిపోయింది. ఒక పెద్దపాము బండ మధ్యలో నుంచి వెళ్లడంతో అది చీలిపోయిందని అక్కడి భక్తులు చెబుతుంటారు. ఆలయం వెనుక భాగంలో ఒక పుట్టులింగం ఉంది. ఇది ప్రతీ సంవత్సరం కొద్దికొద్దిగా పెరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ ఆలయానికి పక్కనే భ్రమరాంబదేవీ ఆలయం, ముందుభాగంలో ఆంజనేయస్వామి విగ్రహం వుంటుంది.

అత్యంత విశిష్టత కలిగిన గుండం

పాంబండపై ఉన్న గుండంలో నీటికి చాలా విశిష్టత ఉందని భక్తులు విశ్వశిస్తారు. అంతపెద్ద బండ మధ్యలో వెలసిన ఈ కోనేరులో ఎల్లప్పుడూ నీరుంటుంది. శ్రీరాముడు లింగాన్ని స్థాపించిన సమయంలో పూజ చేయడానికి పుణ్య జలాల కోసం శ్రీరాముడు బాణాన్ని సందించి బండ మధ్యలో కోనేరును సృష్టించాడని, ఆ నీటితోనే అభిషేకం చేశాడని భక్తులు పేర్కొంటారు. అందుకే ఈ గుండం ఎప్పుడూ ఎండిపోదు. ఈ గుండంలో స్నానం చేస్తే దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని... పొలాల్లో, పశువులపై, ఇండ్లపై ఈ నీటిని చల్లితే ఎలాంటి అరిష్టాలైనా తొలగిపోతాయని ప్రజల నమ్మకం.

హైదరాబాద్ మహానగరానికి 102కిలోమీటర్ల దూరం పరిగి నుంచి మహబూబ్ నగర్ వెళ్ళే బస్సులు,ఆటోలలో ప్రయాణం చేసి కుల్కచర్ల స్టాప్ లో దిగి ఆటోలలో, కాలినడకన ఈ దేవాలయాన్ని చేరుకోవచ్చు. ఆలయం సమీపంలో భక్తుల సౌకర్యార్థం విశాలమైన గదులు అందుబాటులో ఉన్నాయి. దాతల సహకారంతో పాటు ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మెన్ ప్రత్యేక కృషితో ఆలయం దినదిన అభివృద్ధి జరుగుతుంది. త్వరలోనే కల్యాణ మండపం ఏర్పాటు కానుంది.

నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే

అరికపూడి గాంధీ



నిత్యం ప్రజల పక్షాన నిలబడి, ప్రజాకోణంలో వార్తలు రాస్తున్న నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. భవిష్యత్‌లో కూడా ఇలాగే ప్రజల పక్షాన కథనాలు రాయాలి. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. కష్టనష్టాలకు కోర్చి ప్రజల కోసం పనిచేస్తున్న నవతెలంగాణ దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

సామాన్య ప్రజల గొంతుక నవ తెలంగాణ

- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



సామాన్య ప్రజల వార్తలను అనునిత్యం చేరవేస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎల్లవేళలా సేవలు అందిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేయాలని, పత్రిక రంగంలో ఎంతో అభివృద్ధి సాధించాలని, ఇంకా అనేక మంది ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ ప్రజలకు 78వ స్వాతంత్రం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని గుర్తు చేశారు. వారు చేసిన త్యాగాన్ని మరిచి పోకుండా స్మరించుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా కలిసి మెలిసి సామరస్యంగా మెలిగిన నాడే సంపూర్ణమైన అభివృద్ధి సాధ్యమౌతుందని చెప్పుకొచ్చారు. ప్రతి మనిషిలో కష్టపడే తత్వం, నిజాయితీ త్యాగ గుణం ఉండాలని ఆకాంక్షించారు. మానవ సేవే మాధవ సేవగా భావించి అభివద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమౌతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే నవతెలంగాణ పత్రికు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో తాండూరు మార్కెట్ యార్డు అభివృద్ధికి నిరంతర కృషి

- 30ఎకరాల్లో తాండూరులో కొత్త మార్కెట్ యార్డు ఏర్పాటుకు కృషి
- సంక్షేమ పథకాలతో రైతులకు ప్రయోజనం
- రైతు కుటుంబాలను ఆదుకుంటున్న ప్రభుత్వం
- వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మెన్ బాల్‌రెడ్డి

నవతెలంగాణ-తాండూరు



తాండూరు వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మెన్ బాల్‌రెడ్డి అన్నారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తాండూరు మార్కెట్ యార్డు అభివృద్ధి పథంలో నడిపించేందుకు రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు తీసుకుంటున్నామన్నారు. తాండూరులో కోత్త మార్కెట్ యార్డు ఏర్పాటు కోసం కృషి చెయడం జరుగుతుందన్నారు. తాండూరులో 30ఎకరాల్లో త్వరలో కొత్త మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకరాంతో కొత్త మార్కెట్ యార్డు కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతులందరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేసేందుకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మార్కెట్‌లో రైతులకు పూర్తి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు అన్యాయం జరుగకుండా ప్రభుత్వం ఈ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. ధాన్యం నాణ్యతను బట్టి ఈ మార్కెట్ ద్వారా ట్రేడర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసే సౌకర్యం ప్రస్తుతం ఉందని తెలిపారు. దీంతో రైతులకు మద్దతు ధర పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మార్కెట్‌లో రైతులకు ఎలాంటి అన్యాయం జరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రైతులు వ్యవసాయ మార్కెట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ పత్రిక దినదినాభివృద్ధి చెందాలి

వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



నవతెలంగాణ పత్రిక దినదినాభివృద్ధి చెందాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. నవతెలంగాణ పత్రికకు 9 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యాజమాన్యం, స్థానిక విలేకరులు క్రమశిక్షణతో, నిష్పాక్షపాతంగా పనిచేస్తారని కొనియాడారు. నిజాలు నిర్భయంగా రాస్తూ, ఏ ఒక్క కులానికో, వర్గానికో, పార్టీకో వంతపాడకుండా వార్తలు రాయాలని, పాఠకులకు మరింత చేరువకావాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిదిలా పత్రిక ఉంటుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, పత్రిక ఎదుగుదలకు సహకరిస్తున్న వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలుపుతూ మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాద య్య అన్నారు. బుధ వారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రజలు సుఖశా ంతులతో వర్ధిల్లాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వంలో మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నట్టు తెలిపారు. అందరూ ఘనంగా జరుపుకోవాలన్నారు. అలాగే నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల పత్రిక నవతెలంగాణ

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, పకాష్‌గౌడ్



క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ఆ సమస్యల పరిష్కా రానికి నవతె లంగాణ పత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సిబ్బందికి, రిపోర్టర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ముఖ్యంగా కార్మికుల అన్నగారిన వర్గాల ప్రజల కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం ఆ సమస్యల మీద పోరాటం చేస్తున్న వారికి అండగా నిలబడటంలో ముందు వరుసలో ఉంటు ందని ఆయన అన్నారు. రాజకీయా లకతీతంగా అందరూ అభిమానించే పత్రిక నవతెలంగాణ అని ఆయన అన్నారు. ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న కేవలం ప్రజల కోసం పనిచేస్తున్న పత్రిక అని ఆయన తెలిపారు. రాబోయే రోజులలో కూడా ఈ పత్రిక మరిన్ని వాస్తవ కథనాలతో ముందుకు దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజా సమస్యలను వెలికితీసే పత్రిక నవతెలంగాణ

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజల సమస్యలను వెలికితీసి, ప్రజల సమస్యలే పరమావధిగా కొనసాగుతున్న నవతెలంగాణ దిన పత్రికకు 9 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. పత్రిక రంగంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన తనదైన ముద్రవేసుకొని,ఎప్పటికి ప్రజల పక్షాన నిలుస్తూ ఎన్నో కథనాలను ప్రజలకు చేరవేస్తున్న నవతెలంగాణ పత్రిక అనేక మంది ప్రజల ఆదరాభిమానాలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

పోరాట బిడ్డలకు నవతెలంగాణ గుండె చప్పుడు

మాజీ చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి

9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-గండిపేట్



ప్రజల కోసం నిత్యం నవతెలంగాణ అక్షర పోరాటం చేస్తోందని, పోరాట బిడ్డలకు నవతెలంగాణ గుండె చప్పుడు అని నార్సింగి మాజీ చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాగిరి అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోవత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరి ంచుకుని నవతెలంగాణతో మాట్లాడారు.. నవతెలంగాణ నిత్యం ప్రజల పక్షం ఉండాల న్నారు. ప్రజల సమస్యలను వెలికి తీసేం దుకు కృషి చేయాలన్నారు. కార్మికులకు పేదలకు గుండెచప్పుడుగా ఉంటూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో మరింతా గుర్తింపు పొందాలన్నారు. దళితులు, పేదలు, కార్మికుల పక్షాన నవతెలంగాణ ఉంటోందన్నారు. నిజాలను ప్రజలకు వివరించాలన్నారు. అక్రమణలపై ఉక్కుపాదం మోపేలా, వాటిని అరికట్టేలా కృషి చేయాలన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రతీ విషయాన్ని నవతెలంగాణ ప్రజలకు తెలియజేయడం ముందు ఉంటుందన్నారు. తొలి దళిత మహిళా చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం వచ్చినప్పుడు తనకు అండగా ఉందన్నారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చిందన్నారు. ప్రధానంగా మహిళల కోసం ప్రత్యేక చొరవ చూపిందన్నారు. రాజకీయం, సమాజం పట్ల పూర్తిగా అవగాహన పెంచేందుకు కృషి చేసిందన్నారు. తనకు చైర్‌పర్సన్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధానంగా గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి గ్రామాల్లో అభివృద్ధి చేశామన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో ప్రజలకు సంక్షేమ పాలన అందించినట్టు తెలిపారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి నవతెలంగాణ దిన పత్రిక

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలకు, ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తుందని చందానగర్ మాజీ కౌన్సిలర్ జి. రవీందర్‌రావు అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పాదర్శకంగా పని చేస్తూ పేద పీడీత ప్రజల పక్షాన నిలబడి వారిగొంతుకగా పనిచేస్తోందన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిష్పక్షపాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల అభిమానం పొందాలని సూచించారు. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శక్తి మేర పత్రికకు సహకారం అందిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పాఠకులకు తెలియజేస్తూ వాటికీ పరిష్కారాలు చూపడంలో ముందుండాలని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి నవతెలంగాణ పత్రిక చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.

పేదల గుండెచప్పుడు నవతెలంగాణ



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- 9వ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

నవతెలంగాణ-కందుకూరు

పేదల గుండెచప్పుడు నవతెలంగాణ పత్రిక అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అ న్నారు. పత్రిక 9వ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినో త్సవం సందర్భంగా బుధవారం ఆమె శుభాకాంక్షలు తెలి పారు. ప్రజా సమస్యలపై, అక్షరాలను ఆయుధంగా మా ర్చి నవతెలంగాణ పత్రిక ప్రజలకు తెలుపుతోందని అన్నా రు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ, ప్రజా సంక్షేమానికి ముందు ముఖ్యభూమిక పోషిస్తున్నదని వివరించారు. సామాజిక స్పృహతో ప్రజలవాణిని ప్రపంచానికి వినిపించేలా ఈ పత్రిక పని చేస్తున్నదని తెలిపారు. సామాన్యుడు ఎదుర్కొంటున్న కష్టాలపై అనుదినం జనస్వరం అనే నినాదంతో పురుడు పోసుకున్నదని ఎన్ని కష్టాలు ఒడిదుడుకులు వచ్చినా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం పనిచేస్తుందని ఆమె కొనియాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత జనాభా రీత్యా 2వ స్థానంలో రంగారెడ్డి ఉంటుందన్నారు. ఇక్కడ స్థానిక ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన వలస కార్మికు లు ఉంటారని తెలిపారు. ఇక్కడ కూలి పని చేసే వారి నుంచి ప్రపంచ దేశాల్లో గుర్తించబడినవారు ఉన్నారన్నారు. కంపెనీలో పని చేసేవారు, విభిన్నవర్గాలకు విలువైనది మహేశ్వరం నియోజకవర్గమని ఎంతో మందికి ఈ నియోజకవర్గ ఉపాధి కల్పిస్తుందని ఆమె తెలిపారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి నవతెలంగాణ



- నవతెలంగాణ 9వవార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు
- కాంగ్రెస్ యూత్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్

నవతెలంగాణ-కందుకూరు

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నవతెలంగాణ పనిచేస్తుందని కాంగ్రెస్ యూత్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆమన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్య లను నిత్యం వెలికి తీయడంలో ముందు వరసలో నవ తెలంగాణ ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు బయటకు తీస్తూ, ప్రభుత్వానికి అధికారులకు తెలుపుతోందన్నారు. కార్మికులు, ఉద్యోగస్తుల, సమస్యల ను పరిష్కరించే విధంగా కథనా లను ప్రచురిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట రుణ మాఫీ రూ.2 లక్షలు రైతుల ఖా తాలలో సీఎం రేవంత్ రెడ్డి జమచేస్తున్నారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించే విధంగా ముందుకు సాగుతుందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

తక్షణమే స్పందిస్తున్న నవతెలంగాణ



- అన్ని రకాల వార్తలతో నవతెలంగాణ దినపత్రిక
- దోమ గ్రామ కాంగ్రెస్ యువనాయకులు కొల్లూర్ చక్రధర్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాయడంలో ప్రజాస్వామిక బద్ధంగా వ్యవహరిస్తుంది నవతెలంగాణ పత్రిక. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న పత్రిక నవతెలంగాణ ఒక్కటే అనడంలో ఎలాంటి సందేహమూ లేదు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికకు, నవతెలంగాణ సిబ్బందికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.

రహదారి పనుల పరిశీలన




- కమిషనర్ శరత్ చంద్ర

నవతెలంగాణ-గండిపేట్

రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్ర అన్నారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆర్అండ్ బి రోడ్డు ప్రెస్టేజ్ విల్లా నుండి వివేకనంద ప్రధాన చౌరస్తా వరకు ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి రోడ్డు పనుల్లో నాణ్యతను తప్పనిసరి పాటించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ యాదయ్య ఏఈవర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా తెలిపేది నవతెలంగాణ



- 9వ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు
- మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

నిజాలను నిర్భయంగా తెలుపుతూ ప్రజా సమ స్యల పరిష్కారదిశగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నవతెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలపై అనుదినం ఈ పత్రికలో ప్రచురిస్తున్నారని తెలిపారు. అధికార, ప్రతిపక్ష పాత్రలను నిర్భయంగా రాస్తుం దన్నారు. కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అవగాహన కల్పించాలనే లక్ష్యంతో పత్రికా పనిచేస్తుందని వివరించారు. నవతెలంగాణ నూతన ఉరవడితో ముందుకు సాగుతూ వస్తుందన్నారు. సమస్యల కథనాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి నవతెలంగాణ పత్రిక ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నిజాలను నిర్భయంగా రాస్తున్న నవతెలంగాణ



- 9వ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు
- బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు కుమ్మరి నరేష్

నవతెలంగాణ-కందుకూరు

నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుందని బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు కుమ్మరి నరేష్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం, 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా రంగంలో నవతెలంగాణ అణగారిన వర్గాల తరుపున పోరాడుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీసి, అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్తుందన్నారు. ముక్కు సూటిగా కొత్త, కొత్త శీర్షికలతో ప్రజల గుండెల్లో ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలన అంటూ ఊదరగొడుతుందే తప్ప అభివృద్ధిలో వెనకడుగులో ఉందన్నారు. ఇల్లు లేని వారికి, ఇండ్లు ఇవ్వాలని కొత్తగా తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. చాలామందికి కరెంటు బిల్లులు పరిష్కారం కాలేదన్నారు. వారికి ప్రతి నెలా బిల్లులు వస్తున్నాయని చెప్పారు. 200 యూనిట్ల కరెంటు ఎక్కడా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి



- నోటు పుస్తకాలు సామాగ్రి అందజేత

నవతెలంగాణ-గండిపేట్

పేద విద్యార్థులకు ప్రభుత్వ ప్రయివేటు సేవా సంస్థలు ఆదుకోవాలని 18వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకర్ సురేష్ గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు కంపాస్‌లో బ్యాగులు ఇతర సామాగ్రిని అందజేశారు. గుంజు ప్రయివేట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చైతన్ ఇప్పించేందుకు కృషి చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు చేతన అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గుంజు సంస్థ ప్రతినిధి పారితోష్ రాజు, ప్రవీణ్ గౌడ్, చేగురి కుమార్, హెచ్ రాజు భాస్కర్, ప్రధానోపాధ్యాయురాలు సత్యమ్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఇలియాస్ షరీఫ్

నవతెలంగాణ-మియాపూర్

ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలగకుండా అధికారులు చూసుకోవాలని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఇలియాస్ షరీఫ్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్‌లో హెచ్ఎండీఏ అధికారులు కంచె ఏర్పాటు సందర్భంగా ప్రార్థన మందిరాల దగ్గర కంచే విషయంలో బుధవారం స్థానికులకు అధికారులకు స్వల్ప వివాదం రావడంతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఇలియాస్ షరీఫ్ స్థలాన్ని పరిశీలించి ప్రార్థన మందిరాల విషయంలో ప్రజల అభిమతాన్ని అర్థం చేసుకొని అధికారులు నడుచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జాంగిర్, కాజా, జావిద్, నజీర్, అలోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయోద్యమంలో కమ్యూనిస్టులది కీలక పాత్ర



స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టుల ఘనమైన పాత్ర చూస్తే 1920లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భ వించిన తొలి రోజు నుంచి కమ్యూనిస్టుల పట్ల బ్రిటి షు వారి వైఖరి స్పష్టంగా ఉంది. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన మొదటి దశాబ్దంలోనే దానికి వ్యతిరేకంగా మూడు కుట్ర కేసులు బనాయించారు బ్రిటిషువాళ్ళు. అయినా కమ్యూనిస్టు పార్టీని, దాని ఆలోచనలను బ్రిటిషు వారు అణగదొక్క లేకపోయారు. సామ్యవా దం, కమ్యూనిజం భావాలతో ఉత్తేజితుడైన భగత్‌సిం గ్, బ్రిటిషు వారిని అధికారం నుంచి కూలదోయటం ఒక్కటే సరిపోదని, 'సమాజం యావత్తును సామ్యవా ద సిద్ధాంత పునాదులపై మార్పు సాధించే పని మొదలు పెట్టటానికి రాజకీయ విప్లవం పునాది కావాలి' అన్నాడు.

మతోన్మాద శక్తులను ఖండించి, వర్గ ఐక్యతను ఉద్బోధించాడు భగత్‌సింగ్. 'ప్రజలు తమలో తాము ఘర్షణ పడకుండా ఉండాలంటే వర్గ చైతన్యం కావాలి. తమ నిజమైన శత్రువు పెట్టుబడిదారీ విధాన మని పేదలకు, కార్మికులకు, రైతులకు స్పష్టంగా తెలియాలి. కులమేదైనా..రంగేదైనా ఏ మతమైనా పేదల సమస్యలు ఒకే రకమైనవి. మతోన్మాదం, మత ఘర్షణలు పెరగటానికి మూల కారణం ఆర్థిక అంశాలే నని భగత్‌సింగ్ స్పష్టంగా గుర్తించాడు.

ఆ రోజులలో కమ్యూనిస్టు పార్టీ సరిగ్గా ఇదే చెప్పింది. శైశవ దశలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ తన కార్యక్రమంలో చేపట్టవలసిన పోరాట కార్యాచరణ ముసాయిదాలో ఇలా పేర్కొన్నది. విభిన్న జాతులు, మతాల విశ్వాసాలను ఒకదా నికి పోటీగా మరొక దాని ని నిలబెట్టి, ప్రజల మధ్య ఘర్షణను రెచ్చగొట్టాలని చూసే బ్రిటిషు ప్రభుత్వం, స్వదేశీ దోపిడీదారుల జిత్తులమారి ఎత్తుగడల మోసంలో భారతదేశ కార్మికులు, రైతులు పడవద్దని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. అంటరాని వారితో సహా శ్రమజీవు లందరూ ఐక్యంగా దేశీయ, బ్రిటిషు దోపిడీదార్లపై పో రాడాలని కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. లింగ, మత, జాతి సంబంధంగా పౌరులందరికీ పూర్తి సమా నత్వం ఉండాలని, రాజ్యం నుంచి మతం పూర్తిగా వేరు పడి ఉండాలని ఈ కార్యాచరణ ముసాయిదా నొక్కి చెప్పింది. ఎఐటీయుసీ, ఎఐకెఎస్, ఎఐఎస్ఎఫ్, పీడబ్ల్యూఎ లాంటి వర్గ, ప్రజా సంఘాలను ఏర్పాటు చేయటంలోనూ, వాటిని పటిష్టపరచటంలోనూ, ఈ సంఘాల ద్వారా ప్రజలను సమీకరించటంలోనూ కమ్యూనిస్టు పార్టీ చురుకైన పాత్ర నిర్వహించింది.

వలస పాలనకు అంతం పలకాలనే డిమాండ్‌తో పాటు, ప్రజాస్వామిక హక్కుల విస్తరణ, సంఘటిత పడి ఆందోళనలు చేసే హక్కు అమలు చేయటం ద్వా రా నిజమైన ప్రజాస్వామ్యం కోసం కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. 8 గంటల పనిదినం, స్త్రీ, పురు షులకు సమాన హక్కులు, సమాన వేతనం, ఉచిత విద్య కోసం, అస్పృశ్యత నిర్మూలన, పెత్తందారీ, జమీం దారీ ప్రత్యేక హక్కుల రద్దు, దోపిడీల నిర్మూలనలను కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లను లేవనెత్తి, ప్రజలను సమీకరించటం ద్వారా ప్రజల అభీష్టాలకు నిర్దిష్ట రూపం ఇవ్వటంతో స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలు భాగస్వాములు అయ్యారు.

వలస వ్యతిరేక పోరాటంలో కమ్యూనిస్టుల భాగస్వామ్యం ఆ పార్టీ మొదటి మహాసభలో పాల్గొన్న ప్రతినిధుల కూర్పులో కనపడుతుంది. 70 శాతం మంది ప్రతినిధులు ఒకసారి లేక అంతకు మించి జైలు జీవితాన్ని అనుభవించినవారు. వీరందరి జైలు జీవితం కూడితే అది 411 ఏండ్లు ఉంటుంది. జీవితంలో సగభాగం జైలు గోడల మధ్య గడిపారు. ప్రతినిధులలో 53 శాతానికి అండర్ గ్రౌండ్ జీవితం అనుభవముంది.

భారత దేశం అనేక జాతులుగల దేశమని. ఈ జాతులన్నీ స్వేచ్ఛగా అభివృద్ధి చెందగల పరిస్థితులు ఏర్పరచ కలిగినప్పుడే దేశం సమైక్యంగా ఉండగలదని ప్రజలలో ప్రచారం నిర్వహించటం ద్వారా కమ్యూని స్టు పార్టీ దేశ రాజకీయాలకు ఎనలేని సేవ చేసింది. సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానానికి వ్యతిరేకం గా ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటాలలో భాగం గా భారతదేశంలోని జాతుల సమస్యను కమ్యూని స్టులు పరిశీలించారు. శ్రామిక ప్రజల ప్రయోజనాల ను సమర్థిస్తూ, నిజమైన ప్రజాస్వామ్య పతాకాన్ని చేత పట్టి కమ్యూనిస్టు పార్టీ ప్రజల వద్దకు వెళ్ళేది. ప్రజా ఉద్యమాల వెల్లువలో పూర్తిగా నిమగ్నమై పని చేసేది.

కార్మికుల, కర్షకుల పోరాటాలలో, హిందూ ము స్లింల మధ్య ఐక్యతా సాధన లో, అంటరానితనాన్ని ని ర్మూలించి, శ్రమజీవుల మధ్య సౌహార్దతను సాధించ టంలో కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా నిమగ్నమై ఉంటే, సామ్రాజ్యవాదంతో రాజీ పడటంలోనూ, ప్రజా ఉద్యమాలను విచ్ఛిన్నం చేయటంలోనూ, మత మారణ హోమాలు సృష్టించటంలోనూ, దేశాన్ని విభజించే మార్గంలోనూ మతోన్మాద శక్తులుండేవి. దేశ విభజ నానంతరం పంజాబ్, బెంగాలులో జరిగిన మత మారణ హోమాల నుంచి ప్రజలను కాపాడటంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అసాధారణమైన ధీరత్వాన్ని చూపారు. అల్లర్లను తిప్పికొట్టే వీరోచిత ప్రదర్శనలకు నాయకత్వం వహించారు.

మతోన్మాద శక్తులు దేశ విభజనకు తీరిక లేకుండా పనిచేస్తుంటే, కమ్యూనిస్టులు దేశ సమైక్యత కోసం నిలబడ్డారు. జాతీయ పతాకాన్ని, రాజ్యాంగాన్ని అవమానించటంలోనూ, భారత న్యాయ స్మృతిగా మను స్మృతిని అమలు చేయాలని డిమాండ్ చేయటం లోనూ, మత శక్తులు చురుకుగా పని చేస్తుంటే, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు, స్త్రీ పురుషుల మధ్య సమానత్వ సాధనకు, కుల వివక్షతల నిర్మూలనకు, మతం, మత విశ్వాసాలు, తెగలు, జాతుల సంబంధం లేకుండా అందరి సమానత్వం కోసం కమ్యూనిస్టులు పని చేశారు. మతోన్మాదులు హిట్లర్, ముసోలినీ వంటి నియంతలను స్తుతిస్తుండగా, ప్రజాస్వామ్య హక్కుల విస్తారం కోసం, కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక ప్రజలకు మరిన్ని హక్కులను పొందుపర చటం ద్వారా భారత రాజ్యాంగాన్ని బలోపేతం చేయటానికి కమ్యూనిస్టులు కృషి చేశారు.

ఒక్క మాటలో చెప్పాలంటే, మన దేశ శ్రేయస్సు, సమైక్యతల కోసం ప్రాణాలర్పించి నిజమైన దేశభక్తు లుగా కమ్యూనిస్టులు నిలబడగా, దేశాన్ని విడగొట్టిన దేశ ద్రోహులుగా, దేశాన్ని అధిక సంఖ్యాకుల, నిరంకుశాధికారాల, నియంతత్వ దేశంగా మార్చాలని మతోన్మాద శక్తులు కోరుకున్నాయి. మనదేశం యొక్క నిజమైన ప్రగతి, కమ్యూనిస్టుల దక్షతం లోను, వారు చూపే బాట లోను ఉన్నది. తిరోగమన మతోన్మాద, హిందూత్వ శక్తుల చేతిలో దేశానికి భవిష్యత్తు లేదు.

'అనుదినం-జనస్వరం'తో జనంలోకి..

- నవతెలంగాణ నవవసంతం
- కార్మిక, కర్షకుల గొంతుక
- బడుగు, బలహీన వర్గాల పక్షాన అక్షర సమరం
- ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని ముందుకు
- వాస్తవాలకు ప్రతిబింబం
- అనినీతి, అక్రమాలపై ఉక్కుపాదం

రైతు చేతిలో హలం.. కార్మికుడి సుత్తి కొడవలి నేస్తం..
వృత్తిలో నిత్యం యుద్ధం.. కాలం - కలం సాగే
ప్రయాణం..పేదోడి కన్నీటి గాథలే కథనం.. మట్టి
మనుషుల జీవితలే మా సిర చుక్కల తర్పణం..
వాస్తవానికి ప్రతిబింబం.. మా అక్షరం.. అణగారిన
వర్గాల్లో నింపే చైతన్యం.. లక్ష్యం శాస్త్రీయ సమాజం..
అవినీతి, అక్రమాల పై ఉక్కుపాదం మనువాదంపై ధిక్కార
స్వరం.. పత్రిక రంగంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం..
'అనుదినం - జన స్వరం' నినాదం..
ఇది నవతెలంగాణ 'నవవసంత' ప్రస్థానం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత జనాభా రీత్యా రెండోవ స్థానంలో ఉంటుంది. ఇక్కడ స్థానిక ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి బతుకు దెరువు కోసం వచ్చిన వలస కార్మికులు ఉంటారు. ఇక్కడ కూలీ పనిచేసే వారి నుంచి ప్రపంచ దేశాల్లో గుర్తించబడ్డ ఐటీ కంపెనీల్లో పని చేసేశారు. విభిన్న వర్గాలకు నెలవు జిల్లా రంగారెడ్డి. ఇక్కడ రాయల్‌గా బతికే వారి కంటే.. పూటకు తిండిలేని వారి సంఖ్య ఎక్కువ. ఇక్కడి ప్రజలు బడా పెట్టుబడిదారుల చేతుల్లో దోపిడీ గురవుతుంటారు. బతుకు దెరువు కోసం వచ్చిన వలస కూలీల శ్రమను దోచుకోవడంలో ఇక్కడి పెట్టుబడిదారులు దిట్ట. ఇలాంటి విభిన్న సమస్యలపై నవతెలంగాణ ఎన్నో ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ.. అన్నివర్గాల మన్ననాలు పొందుతోంది.

కథనాలు-స్పందనాలు :

– 'మత్స్యశాఖలో అవినీతి తిమింగాలాలు' అనే శీర్షికతో నవతెలంగాణలో ప్రచురించిన కథనంతో జిల్లా యంత్రాంగం స్పందించింది. మత్స్యశాఖలో అవినితిపై రాష్ట్ర స్థాయి కమిటీ వేసి అవినీతిపై విచారణ చేపట్టి. అధికారుల అవినీతి, అక్రమాలను గుర్తించి సంబంధిత అధికారులను సస్పెండ్ చేసింది.


– 'ధాన్యం గోల్‌మాల్' అనే శీర్షికతో ప్రచురించిన కథనంతో సివిల్ సప్లయిస్ శాఖలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ స్పెషల్ ఎంక్వయిరీ చేయించి.. అధికారులపై చర్యలు తీసుకున్నారు.

– 'డబ్బిచ్చుకో.. ఆర్డర్ పుచ్చుకో' అనే శీర్షికతో స్త్రీ– శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిపై ప్రచురించిన వార్తకు కదిలిన యంత్రాంగం హుటాహుటిన మీని అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ టీచర్లుగా ఆర్డర్స్ ఇచ్చింది.

– 'వైద్యశాఖలో వసూళ్ల పర్వం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు ఎన్నో ఏండ్లుగా ఒకే సెక్షన్‌లో పనిచేస్తున్న అధికారులను స్థాన చలనం చేస్తూ.. అధికారిపై చర్యలు తీసుకున్నారు.

– 'భూములు రైతులవి.. పట్టాలు రియల్టరలకు', 'సర్కారు భూములు మాయం' అనే శీర్షికలతో శంకర్‌పల్లిలోని బిలదాఖల భూములపై ప్రచురించిన కథనాలకు స్పందించిన అధికారులు కొన్నింటికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి నవతెలంగాణ దిన పత్రిక



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తుందని ఎస్ఎస్ఆర్ ఎవెన్యూ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పారదర్శకంగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకగా వార్తలు ప్రచురించాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిస్పక్ష పాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల ఆధరాభిమానాలు చూరగొనాలని సూచించారు. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శక్తి మేర పత్రికకు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజల బాధలు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పాఠకులకు తెలియజేస్తూ వాటికీ పరిష్కారాలు చూపడంలో ముందుండాలని ఆకాంక్షించారు.

పేదల గొంతుక నవతెలంగాణ దిన పత్రిక



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తోందని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమ్మిరిశెట్టి సాయిబాబా అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శక్తి మేర పత్రికకు సహకారం అందిస్తామని తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడాలి




నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిలా పని చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ అన్నారు. నవతెలంగాణ పత్రిక 9 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, స్థానిక విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక పారధర్షకంగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుక గా వార్తలు ప్రచురించాలని కోరారు. పార్టీలకు, వ్యక్తులకు వంత పాడకుండా నిస్పక్ష పాతంగా, నిజాలు నిర్భయంగా రాసి ప్రజల అభిమానం పొందాలి. ముందు ముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అగ్రశ్రేణి పత్రికలకు ధీటుగా నవతెలంగాణ పత్రిక ఎదగాలని, మా శక్తి మేర పత్రికకు సహాయ, సాకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజల భాధలు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పాఠకులకు తెలియజేస్తూ వాటికీ పరిష్కారాలు చూపడంలో ముందుండాలని ఆకాంక్షించారు.

ప్రజా స్వరానికి నిలువెత్తు నిదర్శనం

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రజల స్వరం వినిపించేందుకు ప్రజా గొంతుకుగా నిలబడి అంచలంచలుగా ఎదుగుతున్న నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. అంకితభావంతో పనిచేస్తూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేకతను సాధించుకొని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిపే ప్రజా గొంతుకగా నిలిచిన నవతెలంగాణ కుటుంబానికి శుభాకాంక్షలు. అంకితభావంతో పనిచేస్తూ అహర్నిశలు నవతెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పత్రికా విలేకరులకు సిబ్బందికి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఎడిషన్‌లతో ఎదగాలని మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు అందించేందుకు నిరంతర అభివృద్ధి చెందాలని మంచి కథనాలతో నిరంతరం చైతన్య పూరితమైన విజ్ఞానాన్ని పంచే కథనాలు ఎందరికో విజ్ఞాన్యాన్ని సంపాదించాయని, ఈ పదవ వసంతం విజయవంతంగా గడపాలని మనసారా కోరుకుంటున్నాను.

సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏశమళ్ళ నాగరాజు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

సైబర్ నేరస్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏ నాగరాజు అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు. నిరుద్యోగులను లక్ష్యంగా పెట్టుకొని ఉద్యోగాల పేరిట ఆన్‌లైన్ మోసాలు వర్క్ ఫ్రమ్ హొూమ్ అని చెప్పి ఉద్యోగాలు ఇస్తాం అని నిరుద్యోగుల దగ్గర డబ్బులు తీసుకొని మోసాలు చేస్తున్నారని దీనిపై యువకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. యువత లక్ష్యాన్ని గొప్పగా ఎంచుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని నిరంతర సాధన ద్వారా ఏదైనా సాధించగలమని వారు తెలిపారు.

అమ్మాయిలకు ఎలాంటి సూచనలు ఇస్తారు ?

ప్రేమ పేరుతో అమ్మాయిలను ఆన్‌లైన్ ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, టెలిగ్రాఫ్, ఫేస్ బుక్, ద్వారా పరిచయాలు ఏర్పరచుకొని అమ్మాయిలను మోసాలకు గురి చేస్తున్నారు. ఎలాంటి ముఖ పరిచయం లేకున్నా ఆన్‌లైన్ ద్వారా పరిచయాలు ఏర్పరచుకొని మోసపోతున్నారు. తమ అమూల్యమైన జీవితాన్ని లక్ష్యాన్ని సాధించే దిశను మరచి తాత్కాలిక ప్రశాంతత కోసం ఇలాంటి మోసాలకు గురవుతున్నారు. వీటిపై అమ్మాయిలు ఎలాంటి సమస్య వచ్చినా 100కు డయల్ చేయాలని తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు పాటుపడాలని వారన్నారు.

యువతకు మీరిచ్చే సూచన

యువత మంచి మార్గంలో నడిచేందుకు దేశం కోసం పాటుపడి తత్వం ఉన్న నీతి నిజాయితీ గల యువతకు పోలీసులు ఎప్పుడు అండగా ఉంటారని వారు అన్నారు. కొంతమంది యువకులు చెడు మార్గంలో నడిచి తమ అమూల్యమైన జీవితాలు నష్టపోతున్నారని కేసులు ఏవైనా నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు రావు అని ఆలోచన పెట్టుకుని సరైన మార్గంలో తమ జీవితాలను నడిపించుకుని యువత శారీర దృఢత్వంపై మానసిక మనో ధైర్యంపై క్రీడారంగంపై దృష్టి పెడితే ఏకాగ్రత మానసిక ప్రశాంతత ఉంటుందని వారు తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని వారు తెలిపారు.

తల్లిదండ్రులకు మీరు ఇచ్చే సూచన


తల్లిదండ్రులు పిల్లల పరిరక్షణ తప్పక ఉండాలని వారిని నియంత్రించే ప్రధానమైన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని వారు అన్నారు. తమ పిల్లలు తప్పు చేస్తే మొదటగా గ్రహించేది తల్లిదం డ్రులు అని వారిని గ్రహించి వారికి సరైన మార్గంలో నడిపించేందుకు ఇంటి నుంచి మంచి ఆలోచన మొదలు పట్టాలని తోటి వారిని గౌరవించాలని ఆలోచన తల్లిదండ్రుల నుంచి మొదలుకావాలని వారు తెలిపారు. చిన్నప్పటి నుంచి కుటుంబాల సంబంధాలను తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని పిల్లలకు నిరంతరం చెబుతూ నిజాయితీని ఇతరులకు సహాయం చేయాలని తత్వాన్ని చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు నేర్పించాలని అప్పుడే మనం ఆశించిన విధంగా పిల్లలు తయారవుతారని వారు తెలిపారు.

ఎందుకొచ్చిన స్వాతంత్ర్యం


ఆకాశాన్నంటిన ధరలొక వైపు
అదుపులేని నిరుద్యోగమొక వైపు
అవినీతి.. బంధుప్రీతి
అలుముకున్న సమాజమొక వైపు
ఎందుకొచ్చిన స్వాతంత్ర్యం
ఎవరికొచ్చిన స్వాతంత్ర్యం
పదవీవ్యామోహాలు..
కుల,మత,భాషా ద్వేషాలు..
దిగజారుతున్న మానవీయ
విలువలు..
ఎందుకొచ్చిన స్వాతంత్ర్యం
ఎవరికొచ్చిన స్వాతంత్ర్యం
ఆటలకు రాని స్వాతంత్ర్యం
పాటలకు లేని స్వాతంత్ర్యం
కర్షకులకు రాని స్వాతంత్ర్యం
కార్మికులకు లేని స్వాతంత్ర్యం
ప్రశ్నించే గొంతుకు
రాని స్వాతంత్ర్యం
పడతులకు లేని స్వాతంత్ర్యం
సంపదను కొల్లగొడుతు
ప్రజలను చీలుస్తున్న
ఏలికలకొచ్చిన స్వాతంత్ర్యం
యువత భవితవ్యాన్ని శాసిస్తున్న
పాలకులకొచ్చిన స్వాతంత్ర్యం
కాంచవోయి నేటి పరిస్థితి...
మార్చవోయి ఈ పరిస్థితి..

ఈసరి భాగ్యం











29
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | ఆగస్టు 15 2024 | www.navatelangana.com

కేరళ సీఎం సహాయ నిధికి డాక్టర్ బొండాడ గ్రూప్ రూ. 25 లక్షల విరాళం



నవతెలంగాణ-కాప్రా

వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన సర్వం కోల్పోయిన బాధితుల పునరావాసం కోసం కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి కాప్రా డాక్టర్ బొండాడ గ్రూప్ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు బుధవారం కేరళ సీఎం పినరయి విజయన్‌ను సీఎం కార్యాలయంలో కలిసి రూ.25లక్షలు అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పారిశ్రామిక వేత్తలు కేరళ ప్రభుత్వానికి సహకరించినందుకు సీఎం విజయన్ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా సీఎం నేతృత్వంలో అమెరికాలో పర్యటించి తిరిగి రాష్ట్రానికి చేరుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ ఆధర్యంలో ఘన స్వాగతం పలికారు. బుధవారం శంషాబాద్ విమానాశ్రయంలో బోడుప్పల్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో కలిసి వెళ్ళిన మేయర్ అజయ్ మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో పర్యటించి రాష్ట్రానికి తిరిగి వచ్చారని మేయర్ తెలిపారు. స్వాగతం పలికిన వారిలో కార్పొరేటర్లు పద్మారెడ్డి, సుమన్ నాయక్, కితణ్ కుమార్ రెడ్డి, నరసింహ, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, జె.రాములు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో ఫలహారం బండి ఊరేగింపు



- పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ శ్రీనందీశ్వరాలయం నుంచి గడ్డమీది శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ శివకుమార్, పీజీ సుదర్శన్, నాగరాజు, శ్రీనివాస్, వాసు గౌడ్, ప్రవీణ్, నవీన్ గౌడ్, శ్యామసుందర్ రెడ్డి, కోయలకొండ రాజేష్, జగన్ గౌడ్, సాయి గౌడ్, మల్లేష్, తదితరులున్నారు.

బంగ్లాదేశ్‌లో హిందూవులకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-కాప్రా

బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులను బంగ్లాదేశ్ ప్రభుత్వం అరికట్టి వారికి రక్షణ కల్పించాలని కాప్రా ఈద్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ బద్రుద్దీన్ అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ, మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కాప్రా ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో కాప్రా మండల ఆఫీస్ ఎదురుగా నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ జై జవాన్ కాలనీ మస్జిద్ ఉపాధ్యక్షుడు ఎస్ఏ రహీమ్, వంపుగూడ మస్జిద్ అధ్యక్షుడు షేక్ సలీం, ముత్తవల్లి చాంద్ భాయ్, గౌస్, మహమ్మద్ రెహమాన్ షరీఫ్, నూరుద్దీన్, జీలానీ, పర్వేజ్, అహ్మద్, మస్కత్, రాజు గౌడ్, సోమయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం పాఠశాలలో బీఈఎల్ కంపెనీ వారి సహకారంతో ఏర్పాటు చేస్తున్న మూత్రశాలల నిర్మాణ పనులను, బోర్ పనులను ఇతర మౌలిక వసతుల కల్పన పనులను బీఈఎల్ కంపెనీ అధికారులు ఏజీఎం కందుకూరి రవి, డీజీఎం పట్నా జగదీష్, వెంకటాచారితో కలిసి స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బుధవారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు.

ప్రభాకర్ ఆధ్వర్యంలో తీరంగా ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ స్వామి వివేకానంద విగ్రహం వరకు తీరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నాథం, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కాసుల సురేందర్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి వెంకటాచలం, ఉప్పల్ అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర నాయకులు సందీప్ యాదవ్, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ పవన్ కుమార్, జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి నాగమణి, చర్లపల్లి డివిజన్ యువమోర్చా అధ్యక్షులు రాంబాబు ,గంగపుత్ర వివేక్ , బండారి అనిల్, వివిధ కళాశాలల విద్యార్థులు ఉన్నారు.

ఈ నెల 25న మహనీయుల జాతర



నవతెలంగాణ-కాప్రా

బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 25న రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని సామాజిక న్యాయ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కాప్రా మున్సిపల్ పరిధి జమ్మిగడ్డలో మహనీయుల జాతర కరపత్రా న్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ఆట - పాట - మాట బహుజన సాంస్కృతిక ఉద్యమం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యఅతిథులుగా బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు- ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు ఉద్యమకారులు, కవులు కళాకారులు రచయితలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో 'తెలంగాణ ధూంధాం' లాగా మహనీయుల జాతరను జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలకు, పల్లెలకు విస్తరింప చేస్తామన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేకమంది త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సహకారం అయిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సమానంగా అందాలంటే ప్రజలు మేల్కోవాలన్నారు. 'ఇకనైనా మేల్కుందాం.. మనలను మనమే ఏలుకుందాం' అన్న నినాదంతో ఈ మహనీయుల జాతర సాగుతుందని ప్రభంజన్ వివరించారు. ప్రజలు తమ ఓట్లే తామే వేసుకొని రాజ్యాధికారంలోకి రావాలని మహనీయుల జాతర బహుజన సాంస్కృతిక ఉద్యమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. బానిస సంకెళ్లు తెంచుకొని హక్కులకోసం పోరాటం చేయండి అని ఎందరో మహానుభావులు పోరాటలు చేసిన చరిత్రను తెలపడానికి మహనీయుల జాతర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి గగన్ కుమార్, కుంపటి కృష్ణ ప్రసాద్ బాబు, జగన్మోహన్ రావ్, కర్రె మల్లేశం, బెంగుళూరు ప్రసాద్, ఎస్ ఎ రహీం, మరోజు రమేష్ చారి, కొండల్, నర్సింహా చారి, శ్రీనివాస్ , సందీప్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మట్టి అక్రమ తవ్వకాలు

- బండ మాధారంలో యథేచ్ఛగా వ్యాపారం
- పట్టింపులేని రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధి లోని బండ మాధారం గ్రామ ంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా పదుల సంఖ్యలో టిప్పర్లల్లో మట్టిని తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్ లో ఒక ట్రిప్పర్ మట్టికి రూ.5వేల నుండి రూ. 6వేల వరకు డిమాండ్ ఉంది. కాగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతోనే యథేచ్ఛగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి రెవెన్యూ అధికారుల అండదండలతోనే బండ మాధారంలో మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నట్టుగా పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ సెలవు దినాలల్లో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో మట్టి వ్యాపారులు రాత్రిళ్ళు టిప్పర్ల ద్వారా సమీపంలో ఉన్న వెంచర్లు, గోడౌన్ లు, ఇటుక బట్టీ లు, కంపెనీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలము సర్వే నంబర్ 248లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న జక్కుల కుమార్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తుడు మేకల వెంకట్ రెడ్డి ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూముల్లో నుండి మట్టిని తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై ఓరియంటేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై బుధవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. అన్ని పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు), గ్రామ పంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై దృష్టి సారించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా.. కచ్చితమైన ప్రణాళికతో పక్కాగా సర్వే చేయడానికి, సులభంగా సంబంధిత విషయాలు సకాలంలో పరిష్కరించడానికి గాను శిక్షణతో కూడిన సూచలు అందించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో బృందాలుగా ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపర్చడానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీర్లు (నీటిపారుదల శాఖ), ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

బాక్స్ డ్రయినేజీ పనులను పరిశీలన



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నరసింహారెడ్డి నగర్‌లో రూ. కోటి తొంబై ఏడు లక్షల (1.97) వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రయినేజీ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దీపక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రావుల అంజయ్య, మురుగేష్, కాలనీ అధ్యక్షుడు ప్రదీప్, ఉపేందర్, సతీష్, శ్రీకాంత్, జనార్ధన్ తదితరులున్నారు.

మహిళా భవన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో రూ.38లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవన్‌ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు చేయూతనిచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలు సమిష్టిగా ముందుకు వచ్చి ఏదైనా వ్యాపారం చేస్తామంటే తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తానని పేర్కొన్నారు. అందరూ కలిసి మార్కెట్‌లో డిమాండ్ గల వస్తువుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే తొందరగా అభివృద్ధిలోకి వచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. దానికి తన సహకారం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, మురుగేశ్,ఉపేందర్, సతీష్ ముదిరాజ్, శ్రీకాంత్ , తుపాకుల జనార్ధన్, ప్రేమలత, చంద్రకళ తదితరులున్నారు.

మూసీని తలపిస్తున్న సాయిరాం నగర్

- డ్రయినేజీ పొంగి రోడ్లపై పారుతున్న నీరు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు..పట్టింపులేని అధికారులు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని సాయిరాం నగర్ కాలనీలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షంతో కాలనీ మూసీ నదిని తలపిస్తోంది. సాయిరాం నగర్ కాలనీలోని 40 ఫీట్ రోడ్డు పైన డ్రయినేజీ పొంగి మూసీలా ప్రవహిస్తోంది. దీంతో కాలనీలోని ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని, అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సాయిరాం నగర్ కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తేలికపాటి వర్షానికి డ్రయినేజీ హెవీలోడ్ కావడంతో మురుగునీరు రోడ్లపై పారుతుందని తెలిపారు. దీనివల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని బుధవారం కలిశారు. కాప్రా డివిజన్‌లో తాగునీరు, భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ (యూజీడీ) నిర్మాణం, నూతన రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ ర్ రెడ్డి సూచన మేరకు కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎన్‌క్లేవ్‌లో రూ.30 లక్షల వ్యయంతో నూతన యూజీడీ పైపులైన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

సీసీ రోడ్లను నాణ్యతతో వేసేందుకు కృషి

- ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీలో సీసీ రోడ్లను నాణ్యతతో వేసేందుకు కృషి చేయనున్నట్టు ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డు ద్వారక నగర్‌లో రూ.10లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన సీసీ రోడ్డు వేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డుకు క్యూరింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్ పలుమార్లు కోరడంతో సీసీ రోడ్డు పనులు చేపట్టామని ఛైర్పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్, మున్సిపల్ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మారుతి, సన్నీ, రాకేష్, రోడ్డు కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని లింగాపూర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ విద్యార్థులకు సుచిత్ర లోయోలా అకాడమీ బీఎస్సీ విద్యార్థులు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు హైజెనిక్ ఫుడ్‌తో పాటు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ భేరి లక్ష్మీ సంజీవయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ కవిత, ప్రిన్సిపాల్ జోజీ రెడ్డి, హెచ్‌వోడీ జ్ఞాన షిబా, ప్రొఫెసర్ ఓనిక్స్, స్టీఫెన్ ఆశీర్వాదం ఉన్నారు.

ప్రతి ఒక్కరిలో జాతీయత భావం, ఐక్యత పెంపొందాలి



- సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ సత్య కల్లూరి
- విద్యార్థులతో కలిసి జాతీయ జెండాతో ర్యాలీ

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రతి ఒక్కరిలో జాతీయత భావం, ఐక్యత పెంపొందాలని సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ సత్య కల్లూరి అన్నారు. బుధవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మాయిగూడ లోని సాయి సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు సిద్ధార్థ నగర్ నుండి దమ్మాయిగూడ చౌరస్తా మీదుగా పద్మశాలి టౌన్ షిప్ వరకు భారీ జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. మనమంతా భారతీయులమని, జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సత్య మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కష్ట ఫలితమే స్వాతంత్రమని, దేశ నిర్మాణం పట్ల మన నిబద్ధతను చాటుకుంటూ అందరి హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో జాతీయ జెండాతో మన సంబంధం ఎల్లప్పుడూ వ్యక్తిగతం కంటే అధికారికంగా మరియు సంస్థాగతంగా ఉండాలని, దేశవ్యాప్తంగా ప్రజలందరూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, సంహిత, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కామ్రేడ్ నారాయణమ్మకు విప్లవ జోహార్లు

- నివాళులర్పించిన ఐఎఫ్‌టీయూ, ఐపీఓడబ్ల్యూ సంఘాల నేతలు



నవతెలంగాణ-జవహర్ నగర్

కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతోమంది విప్లవ కారులతో అమ్మగా, అక్కగా ప్రేమతో పిలుచుకునే నారాయణమ్మ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఐఎఫ్‌టీయూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, హైదరాబాద్ జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేశ్వర్లు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపీఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బుధవారం ఉదయం ఆమె తీవ్ర అస్వస్థతకు గురై మరణించారని వెల్లడించారు. అమరుడు, సీపీఐ(ఎం.ఎల్) నాయకులు రామన్నగౌడ్ సతీమణిగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నదని, భర్తతో పాటు తనవంతుగా విప్లవోద్యమానికి చేదోడు వాదోడుగా కొనసాగిందని కొనియాడారు. ఇంటికి వచ్చిన ఎందరో ఉద్యమకారులను తల్లిలా ఆదరించి, ఎందరికో ఆత్మీయురాలైన నారాయణమ్మ మృతి విప్లవ అభిమానులకు, వారి బంధు మిత్రులు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడుతూ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు ఆమె చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరేందర్, శ్రీధర్, సురేందర్, బిట్టు పాల్గొన్నారు.

అనుమతుందా అని అడిగినందుకు అమ్మ నా బూతులు

- బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై బూతులతో విరుచుకుపడిన నిర్మాణదారుడు
- చర్యలు తీసుకుంటాం : కమిషనర్



నవతెలంగాణ-బోడుప్పల్

నిర్మాణం చేపట్టిన స్థలం దగ్గరకు వెళ్ళి నిర్మాణపు అనుమతి కాపీ అడిగినందుకు కార్పొరేషన్ సిబ్బందిని బూతులు తిట్టిన సంఘటన బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్ ఫ్రీ విలేజ్ రోడ్డు నెంబరు 5లో నూతనంగా చేపట్టిన నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో బోడుప్పల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని సదరు నిర్మాణం దగ్గరకు వెళ్లి అనుమతి వివరాలను తెలుసుకోవాలని చెప్పడంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీకాంత్ సదరు నిర్మాణం వద్దకు వెళ్లి అనుమతి కాపీ ఇవ్వాలని కోరాడు. దీంతో సదరు నిర్మాణదారుడు పత్రికలో రాయ లేని భాషను ఉపయోగించాడు. దీంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది జరిగిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళాడు. కాగా తాను నిర్మాణం చేపట్టిన ఇంటిని కాలుతో తన్నడం వలనే తనకు కోపం వచ్చిందని నిర్మాణదారుడు చెప్పడం కొస మెరుపు..

టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఇంటి నిర్మాణదారుడు పరుషపాదజాలంతో దూషించిన అంశంపై కమిషనర్ రామలింగంను వివరణ కోరగా విధుల్లో భాగంగానే సిబ్బందిని నిర్మాణం జరుగుతున్న స్థలం వద్దకు వెళ్ళి అనుమతులు పరిశీలించాలని ఆదేశించామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనుమతి కాపీ అడగ్గా సదరు నిర్మాణందారుడు కార్పొరేషన్ సిబ్బందిని బూతులు తిట్టిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తప్పకుండా ఉంటాయని తెలిపారు.

దేశభక్తిని పెంపొందించేలా 'హర్ ఘర్ తిరంగా' అభియాన్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దేశభక్తిని పెంపొందించే విధంగా హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ వాజ్‌పేయ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగార్జున, సంతోష్ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, జాతీయ వాదులు, యువకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ లు పాల్గొన్నారు. ఎందరో మహానుభావులు, ప్రాణ త్యాగం చేశారని, వారిని తలచుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, జగన్, ఏబీవీపీ అఖిల్ సింగ్, బీజేపీ నాయకులు ఉడుత నవీన్, సురాజ్ సింగ్, సాయి సురేష్, మహేష్, మధు, సాయి, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

30

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వికారాబాద్

గురువారం | ఆగస్టు 15 2024 | www.navatelangana.com

జాతీయ పతాకం ఎగరేసిన బీజేపీ మండలాధ్యక్షులు



నవతెలంగాణ-మంచాల
బీజేపీ మండలాధ్యక్షులు పాండాల జంగయ్య గౌడ్ మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బుధవారం తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధానిమోడీ 'హర్ ఘర్ తిరంగా' జెండా పిలుపు జాతీయ జెండాను ఎగురవేశారని తెలిపారు.

బాధితకుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని బాసుపల్లి గ్రామంలో ఆంధ్రజ్యోతి విలేకరి ఆంజనేయులు తల్లి మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బాధితకుటుంబాన్ని పరామర్శిం చారు. ఆయనతో పాటు దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ముకుంద అశోక్, పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

- ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య



నవతెలంగాణ-కుల్కచర్ల
మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల (బాలుర) కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో భర్తీ కాకుండా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీలో 11, బైపీసీలో 22 సీట్లు ఖాళీగా ఉన్నాయని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ నెల 17నుండి 19వరకు నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మరింత సమాచారానికి 8008 850704 సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు సన్మానం

- మాజీ జడ్పీటీసీ కే, సుజాత వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-ధారూర్
స్వాతంత్ర దినోత్సవాన్ని తిరస్కరించుకొని విద్యార్థి విద్యార్థులను ప్రోత్సహించాలని ఉదేశంతో మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 2023-24.లో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 173 మంది విద్యార్థిని విద్యార్థులకు కేఎల్ఆర్ అకాడమిక్ అవార్డ్స్ అందజేస్తున్నట్లు అలాగే ప్రతి విద్యార్థి విద్యార్థినిలకు శాలువాతో సన్మానించి మెమోంటో అందిస్తామని మండల మాజీ జడ్పీటీసీ కె.సుజాత వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మండలంలో తిరంగా యాత్ర కార్యక్రమం



నవతెలంగాణ-దోమ
మండల కేంద్రంలో తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో దేశభక్తుల ప్రాణాల త్యాగాన్ని బలి తీసుకున్నటువంటి స్మారకదినం భారతదేశ విభజన ఘోరమైన ఊచకోతలతో కూడిన ఒక విషాదగాథ. దేశ విభజన సందర్భంగా అసువులు బాసిన దేశ అమర వీరులను స్మరించుకుంటూ వారికి సంఘీభావంగా భారీ తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్వీస్‌మెన్ గురునాథ్‌రెడ్డి, అనంతయ్య, కాశయ్య, మహేష్, బందయ్యా, శ్రీకాంత్, కృష్ణ, శివ, కుల సంఘాల నాయకులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో నాయకులు



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని రాకొండా గ్రామానికి బీజేపీ కార్యకర్త తిరుపతి సోదరి శ్రీలత, అశోక్ వివాహం కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెంటయ్యగుప్త, ఓబీసీ మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయ్ కుమార్, పరిగి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు టీవీ నర్సింలు, బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం





నవతెలంగాణ-శంషాబాద్
అమెరికా పర్యటన ముగిం చుకొని ఢిల్లీకి అక్కడి నుంచి హైద రాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఘన స్వాగతం లభిం చింది. ఆయనకు మంత్రి డీ.శ్రీధర్ బాబు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య మల్ రెడ్డి రంగారెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.

ఏరులై పారుతున్న మురుగునీరు

- ప్రత్యేక పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం
- సమస్యను వెంటనే పరిష్కారం చేయాలి
- జాపాల గ్రామస్తులు భీమనమోని పరమేశ్





నవతెలంగాణ-మంచాల
జపాల గ్రామంలో అండర్ డ్రయినేజీ మురుగు నీరు సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని భీమనమోని పరమేశ్ అధికారులను కోరారు. బుధవారం మండల పరిధిలోని జపాల్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ..గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయం వెనుక ఇండ్ల మధ్యన అండర్ డ్రయినేజీ వ్యవస్థ చెడిపోయి మురుగు నీరు అంతా ఏరులై పారుతుందన్నారు. ఆ మురికి వాసనకు దోమల వల్ల ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. గతవారం రోజుల క్రితం చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కనీసం ఇలాంటి సమస్యలను పరిష్కారం చేయక పోవడమేంటని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అండర్ డ్రయినేజీ మురుగు నీరు సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను కోరారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి



- వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏ.నాగరాజు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
విద్యార్థులు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏ. నాగరాజు అన్నారు. పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో స్కూల్ క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏజీఎం జి.వెంకట వలికుమార్, వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ ఏ. నాగరాజు, ఎస్ఏపీ కళాశాల ప్రిన్సిపాల్ మందారిక, అడ్వకేట్ రాజశేఖర్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐఏ.నాగరాజు మాట్లాడుతూ..విద్యార్థులు నాయకత్వ లక్షణాలను చిన్నప్పటి నుంచే పెంపొందించుకోవాలని 100మందిలో 'నేనొక్కడినే కాదు 10 మందిలో నేనొక్కడిని' అనేవిధంగా నడుచుకోవాలని విద్యార్థులకు తెలిపారు. మంచి ఆలోచన చిన్నప్పటినుండి అవవరుచుకోవాలని అందుకు మహానుభావుల దేశం కోసం ప్రాణాలర్పించిన వారి చరిత్రను జీవిత సత్యాలు వారి వెనకాల ఉన్న విజయాలు ఆదర్శంగా తీసుకోవాలని అప్పుడే ఉన్నతులుగా ఆదర్శవంతంగా జీవిస్తామని వారన్నారు. ఏజీఎం జి.వెంకట వలికుమార్ మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు వారి లక్ష్యం వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా నారాయణ పాఠశాలలు కృషి చేస్తున్నాయని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా విద్య అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లోనూ నైపుణ్యత సాధించాలంటే ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయులతో మాట్లాడి సందేహాలు తీర్చుకోవాలని సూచించారు. అప్పుడే చదువుతున్న సబ్జెక్టుపై పట్టు సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తెరిసా జాన్సన్, డీన్ సంగమేశ్వర్, రీజనల్ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ యోగేందర్, ఏవో రాఘవేందర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
నార్సింగ్ లోని నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్ శారదా విద్యానికేతన్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరి, నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులైన భరతమాత, ఝన్సీలక్ష్మిబాయ్, మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజుల వేషధారణలతో దేశ భక్తిగీతాలకు డ్యాన్సులు చేసి అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ..విద్యార్థులు జాతీయ గీతాన్ని గౌరవించాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగలను గుర్తుకు చేసుకొంటూ వారి నుండి స్ఫూర్తిని పొందాలని సూచించారు. అందరూ ఐకమత్యంతో మెలగాలని, విలువలు, సామాజిక స్పృహతో ముందుకు సాగాలన్నారు. సాటి వారికీ సహాయసహకారాలు అందజేస్తూ, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రతిభ పాటవాలు సాధించాలని కోరారు. కరస్పాండెంట్ పూర్ణిమ భరత్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులందరూ కలిసిమెలిసి, సోదర భావంతో మెలుగుతూ బాగా చదువుకొని పైకి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కుల్సుమ్, హరిత, ఇందు తదితరులు పాల్గొన్నారు.

మాస్కోలో 'బిగ్ సిటీస్ ఇన్ మాస్కో' ఫొటో ఎగ్జిబిషన్



- 'వావ్ మాస్కో' వీడియో ఆర్ట్ కాంటెస్ట్
- రానున్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన 14 మంది ఫొటోగ్రాఫర్లు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి
'టెరిటరీ ఆఫ్ ది ఫ్యూచర్ మాస్కో 2030'లో భాగంగా మాస్కోలో 'బిగ్ సిటీస్ ఇన్ మాస్కో' ఫొటో ఎగ్జిబిషన్, వీడియో ఆర్ట్ కాంటెస్ట్ 'వావ్ మాస్కో' నిర్వహించనున్నారు. ఈ రెండు ఈవెంట్‌లు ఆగస్టు 1వ తేదీ నుంచి 8 వరకు జరగనున్నాయి. ఈ ఎగ్జిబిషన్‌కు బ్రిక్స్ దేశాల నుంచి ప్రసిద్ధ ఫొటోగ్రాఫర్‌లు రానున్నారు. టామ్ లిస్బోవా, లియు జియోక్సియా, లెటిటియా లాంపెర్ట్, అలెగ్జాండర్ పెట్రోస్యాన్, బ్రెజిల్, ఇండియా, చైనా, రష్యా, దక్షిణాఫ్రికా నుంచి 14 మంది హాజరుకానున్నారు. వీడియో ఆర్ట్ కాంటెస్ట్ వావ్ మాస్కో విజేత నగరంపై షార్ట్ ఫిల్మ్ తీయనున్నారు. ఈ ఈవెంట్‌ను ఫొటో వీసా ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆర్ట్ డైరెక్టర్, అనేక అంతర్జాతీయ ఫొటోగ్రఫీ, కాంటెంపరరీ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ల మోడరేటర్ ఇరినాచ్మిరేవా నిర్వహించనున్నారు. ఎగ్జిబిషన్‌తో పాటు ఫోరమ్ ఫెస్టివల్ అతిథులు ప్రాజెక్ట్ క్యూరేటర్, ఫొటోగ్రాఫర్‌లతో పబ్లిక్ లెక్చర్లు, మాస్టర్ క్లాసులు ఉంటాయి. వీరు ఫొటో గ్రఫీ విభిన్నశైలులు, సాంకేతికతలపై మాటాడతారు. ఈ ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొనే వారు మాస్కో చిత్రాలను తీసుకుంటారు. ఇది తరువాత రాజధానిపై ఒక పుస్తకం రాయడానికి ఆధారం కానుంది. ఈ ఎగ్జిబిషన్ ఆగస్టు 8న జర్యాడే పార్క్ దగ్గర 'అండర్‌గ్రౌండ్ మ్యూజియం'లో జరగనుంది. ఈ ఎగ్జిబిషన్ సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. మాస్కోలోని 9 ఇతర ప్రదేశాలను కవర్ చేస్తుంది. వీటిలో ప్రతి ఒక్కటీ పాల్గొన్న వారి పనిని హోస్ట్ చేస్తుంది. వీడీఎన్కేహెచ్ 3 సైట్‌లలో అర్బత్ స్ట్రీట్‌లో క్రాస్నాయ ప్రెస్న్యా పార్క్, 'త్రీ వోక్జాలా, డిపో ఫుడ్‌మాల్ ఉన్నాయి. బ్రిక్స్ ఫొటోగ్రాఫర్‌ల లెన్స్‌ల ద్వారా ఈ చిత్రాలు రానున్నాయి. ఆగస్టు 10,11 తేదీల్లో జర్యాదే పార్క్‌లోని స్మాల్ యాంఫి థియేటర్‌లో 'జోలోటోయ్ కోలోస్" ఫౌంటెన్ సమీపంలో వినోద ప్రదేశం, సినిమా మ్యూజియం స్క్వేర్, ఒస్టాంకినో పార్క్ దక్షిణ ద్వారం 'సెవర్నో చెర్టానోవో' జిల్లాలో, పోక్రోవ్కీ, యౌజ్స్కీ బౌలేవార్డ్‌లలో జరగనున్నాయి. ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్‌లతో పాటు భారతదేశం, చైనా, ఇండోనేషియా, బ్రెజిల్, రష్యా నుంచి పది మంది ఔత్సాహిక చిత్ర నిర్మాతలను మాస్కో స్వాగతించనుంది. ఫోరమ్ ఫెస్టివల్ 'టెరిటరీ ఆఫ్ ది ఫ్యూచర్ మాస్కో 2030' ఫ్రేమ్‌వర్క్‌లో నిర్వహించనున్న వావ్ మాస్కో వీడియో ఆర్ట్ కాంటెస్ట్‌లో వీరు ఫైనలిస్టులుగా ఉంటారు. 12 దేశాల నుంచి 294 మంది నుంచి ఫైనలిస్టులు ఎంపిక జరుగుతుంది. అంతర్జాతీయ జ్యూరీ ఆగస్టు 15న వేడుకలో విజేతను నిర్ణయిస్తారు. విజేతకు బహుమ తితో పాటు మాస్కో గురించి ఒక లఘు చిత్రాన్ని రూ పొందించే అవకాశం ఇస్తారు. మాస్కో ఇంటర్నేషనల్ ఫి ల్మ్ వీక్‌లో భాగంగా ఈ చిత్రాన్ని ఆగస్ట్ 24న జర్యాడే పా ర్క్‌లోని స్మాల్ యాంఫి థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. భవిష్యత్ భూభాగం మాస్కో 2030' అనేది మెగా సిటీ, అర్బనిజం, ఆవిష్కరణల అభివృద్ధికి అంకితమైన ఫోరమ్ ఫెస్టివల్ ఇది.

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ శశాంక
- శివరాంపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-రాజేంద్రనగర్
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని కలెక్టర్ శశాంక వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం శివరాంపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీచేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని, డాక్టర్లు అప్రమత్తత పాటించి సీజనల్ వ్యాధులు సోకాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులతో ముచ్చటించారు. వారికి అందుతున్న వైద్యం, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రూంను, ఫార్మసీ స్టోరును, డాక్టర్ల గది, రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. కేంద్రానికి ఏ యే కాలనీల నుండి వైద్యానికి వస్తారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. తనిఖీలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, తహశీల్దార్ రాములు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలో బార్బర్ దారుణ హత్య

- కుటుంబ కలహాలతోనే హత్య
- పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు



నవతెలంగాణ-గండిపేట్
రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీలో ఓ బార్బర్ దారుణంగా హత్యకు గురైన ఘటన బుధవారం జరిగింది. నార్సింగి సీఐ హరికృష్ణరెడ్డి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి గ్రామానికి చెందిన రాజు (47), ప్రవీణ్‌లు బంధువులు. ఇద్దరు బార్బర్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెలలో వ్యక్తిగత కారణాలతో ఇద్దరు గొడవ పడ్డారు. దాంతో రాజుపై ప్రవీణ్ కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున రాజు ఇంటికి వెళ్లిన ప్రవీణ్ తన వెంట తెచ్చుకున్న బ్లేడుతో రాజుపై దాడి చేసి, అతి దారుణంగా హత్య చేశాడు. అనంతరం నార్సింగి పోలీసుస్టేషన్‌లో నిందితుడు లొంగిపోయాడు. నార్సింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన



- రైలు ఢీకొని మేకలు మృతి, సంఘటనపై స్పందన
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన వెటర్నరీ డాక్టర్ శ్వేత
- జిల్లా వెటర్నరీ అధికారికి నివేదిక అందజేస్తాం



నవతెలంగాణ-ధారూర్
మండల పరిధిలోని డీకే తండాకు చెందిన రైతులు మంగళవారం తమ మేకలను మేపడానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. అదేసమయంలో అడవి పందుల గుంపు రావడంతో మేకలు ఒక్కసారిగా భయపడి రైలు పట్టాల పైకి వచ్చాయి. దాంతో తాండూర్ వైపు వెళ్లే రెండు ట్రెన్లు ఒకేసారి రెండు పట్టాలపై రావడం మేకలను ఢీకొట్టడంతో 66 మేకలు మృతిచెందాయి. బుధవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెటర్నరీ డాక్టర్ శ్వేత మేకల యజమానుల వివరాలను నమోదు చేసుకున్నారు. 1)చంద్రి భాయ్ భర్త చందర్ 20 మేకలు, 2)ఫుల్ సింగ్ తండ్రి గుమ్మానియా 7 మేకలు. 3) కిష్టి భాయ్ భర్త వసురం 15 మేకలు. 4) రమేష్ తండ్రి సోమ్లా నాయక్ 20 మేకలు మరణించినట్లు నివేదిక తయారుచేసి జిల్లా వెటర్నరీ అధికారికి అందిస్తామని వెటర్నరీ డాక్టర్ శ్వేత అన్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారికి భరోసా కల్పించారు.

నేడు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

- సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉండాలి
- సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షులు నరసింహా రెడ్డి



నవతెలంగాణ-బంట్వారం
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మూడో విడత పంట రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి రూ. 2 లక్షలు రైతులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అందుకు కాంగ్రెస్‌కు ప్రజలు రుణపడి ఉండాలని మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. నేడు ఖమ్మం జిల్లాలోని వైరలో రుణమాఫీ నిధులు విడుదల చేయనున్నారు. మూడో విడతలో రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేస్తున్నారు. జులై 18న మొదటి విడత 1 లక్ష రుణమున్న రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేసిందన్నారు. జులై 30న అసెంబ్లీ వేదికగా రెండో విడత రూ.1 లక్ష నుండి 1 లక్ష 50 వేలు రుణమాఫీ అమలు చేసిందన్నారు. 12 రోజుల్లో దాదాపు రూ. 17.55 లక్షల రైతుల కుటుంబాలకు రూ.12 వేల కోట్లకు పైగా రుణమాఫీ నిధులు జమ చేయడం తెలంగాణ చరిత్రలో మొదటిసారి అని ఇది గొప్ప పరిణామమని చెప్పుకొచ్చారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఎంజీఐటీ కాలేజీలో ర్యాలీ
- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి



నవతెలంగాణ-గండిపేట్
విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గండిపేట్‌లోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో కలిసి తండాకు ఇతర చెడుపదార్థా లకు వ్యతిరేకంగా ర్యాలీతోపాటు అవగాహనా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్దేశించి మాట్లాడుతూ... చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే భవిష్యత్తులో విద్యార్థికి మంచి పునాది ఉంటుందన్నారు. వ్యసనాలతో జీవితంతో పాటు కు టుంబ బంధాలు బంధుత్వాలు తెగిపోయే అవకాశం ఉం టుందని తెలిపారు. సరదాగా అలవాటు పడి తర్వాత చె డు వ్యసనాలను వదిలి ఉండలేని పరిస్థితి ఏర్పడుతుం దన్నారు అందువలన విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి సమాజ అభివృద్ధిని నిర్మించాల ని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి బాల్‌రెడ్డి, డిఎస్డబ్ల్యూ ఆఫీసర్ ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి, హెచ్ఓడీ డాక్టర్ హరిలీల, వర్మ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి - వికారాబాద్
గురువారం | ఆగస్టు 15 2024 | www.navatelangana.com

బర్రెలక్కను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-ఆమనగల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బర్రెలక్క (శిరీష)ను కాంగ్రెస్ శ్రేణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రానికి సొంత పని నిమిత్తం విచ్చేసిన బర్రెలక్కను కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మా నాయక్, సీనియర్ నాయకులు జహంగీర్ అలి, సురేష్, శివమణి, గణేష్, కార్తిక్, మణికంఠ, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

జెండావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మండల తహసీల్దార్ విజయ్ కుమార్



నవతెలంగాణ-కొడంగల్

భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం కొడంగల్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్నట్టు మండల తహసీల్దార్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పతాక ఆవిష్కరణలో అధికారులు, అనాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టులపై మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య



నవతెలంగాణ-షాద్‌నగర్

కమ్యూనిస్టులు భారత దేశ దుర్మార్గులు అని వ్యాఖ్యానించిన బండారు రమేష్ తన మాటలను వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని హిందు వాహిని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కమ్యూనిస్టులను కించపరచి మాట్లాడటంపై ఆయన స్పందించి, మాట్లాడుతూ కమ్యూనిస్టులు భారతదేశంలో తప్ప ఇస్లామిక్ దేశాల్లో లేరని అనడం మాట్లాడటం సరైంది కాదన్నారు. కమ్యూనిస్టులు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా వంటి ప్రపంచ దేశాలల్లోనూ కమ్యూనిస్టులు ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు పేదల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం పోరాడుతున్నారని వెల్లడించారు. కానీ మతాలకు కమ్యూనిస్టులు వ్యతిరేకం కాదనీ, అన్ని కులమతాల హక్కులను కాపాడేం దుకు పోరాడేది ఒక్క కమ్యూనిస్టులేనని తెలిపారు. భారత దేశ స్వాతంత్రో ద్యమంలో ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, సుక్కు దేవ్ లాంటివారు కమ్యూనిస్టులేనని, దళితులు గిరిజనులు బీసీలు మైనార్టీలు హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులను విమర్శించడం సరైంది కాదని హెచ్చరించారు. హిందూ ధర్మం హక్కుల కోసం పోరాడుతున్నది కూడా కమ్యూనిస్టులేనని, మనిషిని మనిషిగా చూడాలనీ, కులాల పేరా మను షులను దూరం పెట్టొద్దన్నారు. యావత్ మానవాళి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులపై ఆరోపణలు చేయడమంటే, హక్కులపై దాడి చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు కమ్యూనిస్టులపై మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనారోగ్య బాధితునికి ఉప్పల చేయూత



నవతెలంగాణ-ఆమనగల్

నియోజకవర్గంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షకీల్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓవైసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ బుధవారం బ్రెయిన్ సర్జరీ అయిన షకీల్ కుటుంబాన్ని పరామర్శించి, షకీల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసు కున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం తన ట్రస్ట్ ద్వారా రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న షకీల్ కుటుంబానికి అండగా ఉంటా మని ఉప్పల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహమాన్, నాయకులు రషీద్, అఖిల్, శ్రీశైలం, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి అక్షితకు అండగా ఉంటాం


- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్
- వైద్య ఖర్చుల కోసం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన నాలుగేండ్ల చిన్నారి చిటికెల అక్షిత (పుట్టుకతో మూగ) అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ బుధవారం చిన్నారి అక్షిత వైద్య ఖర్చుల నిమిత్తం తన ట్రస్ట్ ద్వారా రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్‌లో అక్షిత చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తానని ఉప్పల చిన్నారి తండ్రి శ్రీనివాసులు కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం, బీఆర్ఎస్ నాయకులు తిరుమణి శ్రీశైలంగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, తుమ్మ రమేష్, కనుక వెంకటయ్య, మల్లేష్, బీఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షులు దారమోని గణేష్, సిద్ధగోని నరేష్, రామకృష్ణ, శేఖర్‌గౌడ్, నాగరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా భారీ ర్యాలీ



నవతెలంగాణ-చేవెళ్ల

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన, ర్యాలీని నిర్వహించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి షాబాద్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, శంకర్‌పల్లి చౌరస్తాలో ర్యాలీని ముగించారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా హిందువులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.అనంతరం సీనియర్ లెక్చరర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చేవెళ్లలో దుకాణ దారులు అందరూ స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రాంత హిందు సంఘాలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగదళ్ కార్యకర్తలు ఏబీవీపీ కార్యకర్తలు, కళాశాలల విద్యార్థులు, పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్మిషన్ లేకుండానే పాఠశాలల నిర్వాహణ

- జిల్లాలో పట్టించుకోని సంబంధిత అధికారులు
- వ్యాపారం దెబ్బతినొద్దని పర్మిషన్ లేకుండానే పాఠశాలల నిర్మాణాలు



నవతెలంగాణ-కొందుర్గు

ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, సంపాదననే లక్ష్యంగా చేసుకుని వేల రూపాయలు ఫీజుల వసూళ్లు చేస్తున్నాయి. బాల్యం దశలో ఆడుకోవాల్సిన సమయంలో చదువుల పేరుతో ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో జాయిన్ చేసి వేలకు వేలు ఫీజులు కడుతున్నారు. పసి మనస్సులోనే ట్యాలెంట్ వెలికితీయాలనే తపనతో ఆ చిన్నారులపై ఒత్తిడి పెంచుతున్నారు. క్రమశిక్షణ పేరుతో కట్టడి చేస్తూ ఇంగ్లీష్ మీడియం చదువుల పేరుతో పసిపిల్లల మెదడు పైన భారం వేస్తున్నారు. ఈ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం జిమ్మిక్కుల గారడీ చేస్తూ, ర్యాంకుల పేరుతో తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి. ఏడాదికి 3,4,5 తరగతుల పిల్లలకు సుమారుగా రూ.30 వేల వరకు ఫీజు రూపంలో వసూళ్లు చేస్తున్నారు. చదువును వ్యాపారంగా చేసుకుని డబ్బుల సంపాదననే ప్రధాన ధ్యేయంగా అవలంభిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యల తీరుపట్ల చిన్నారులు తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోతున్నారు. తెలిసి, తెలియని పసి పిల్లల చదువు పేరిట ఒత్తిడి తేస్తే, భయపడే విధంగా వ్యవహరిస్తున్నాయనీ ప్రయివేట్ పాఠ శాలల యాజమాన్యాలు దుయ్యబడుతున్నారు.

ఇండస్‌వ్యాలి ప్రయివేట్ పాఠశాల ప్రభుత్వం రికార్డుల ప్రకారం వికారాబాద్ జిల్లాలోని పరిగిలో నిర్వహిస్తున్నారు. ఈ మధ్యనే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో నిర్వహిస్తున్నారు. పాఠశాల పర్మిషన్ వికారాబాద్ జిల్లాలో ఉంది. కానీ పాఠశాల నిర్వహణ మాత్రం రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గు మండలంలో నిర్వహిస్తున్నారు. కానీ కొందుర్గు మండలంలోని పాఠశాలకు పర్మిషన్ లేదు. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. అయితే పాఠశాల నిర్వాహకులు, ప్రభుత్వం నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నచోటనే పాఠశాలలు ఉండాలి. మరో చోట నూతనంగా పాఠశాల నిర్వహించాలనుకుంటే ఆ విద్యా సంవత్సరానికి ముందుగానే అనుమతుల కోసం ప్రయత్నం చేసుకోవాలి. కానీ విద్యా సంవత్సరం ప్రారంభంలో వ్యాపారం దోరణితో కొందుర్గు మండలంలో అనుమతులు రాకముందే అడ్మిషన్‌లు చేసుకుంటూ పాఠశాలను నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అంటూ ఇండస్ వ్యాలీ పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలోని పరిగిలో ఉన్న మెయిన్ బ్రాంచ్‌కు సంబంధించిన లైసెన్స్ గురించిన వివరాలు అడుగగా, అక్కడ అనుమతులు ఉన్నాయి. కొందుర్గు మండలంలోని పాఠశాలకు అనుమతులకు సంబంధించిన డాక్యుమెంట్లు విద్యాశాఖ కార్యాలయంలో పరిశీలనలో ఉన్నాయి. కొందుర్గు మండలంలో ఇండస్ వ్యాలి పాఠశాల నిర్వహణ జరుగుతుంది. అనుమతులు మాత్రం వికారాబాద్ జిల్లాలో ఉన్నాయి. నిర్వహణ మాత్రం మరొక్క జిల్లాలో నిర్వహిస్తున్నారు.

పాత పాఠశాల పర్మిషన్‌తోనె నూతన పాఠశాలను కొందుర్గు మండలంలోని పులుసు మామిడి గ్రామపంచాయతీ రామచేంద్రపురం గ్రామంలో రాజా బహద్దూర్ వెంకటరాంరెడ్డి బిల్డింగ్ సముదాయంలో పాఠశాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్న మండలంలోని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోకుండా వ్యవహరించడం గమనార్హం.

మరో రెండు రోజుల్లో పరిమిషన్ రావచ్చు



మండల విద్యా శాఖ అధికారి వివరణ కోరగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా పాఠ శాలను నిర్వహిస్తున్నారనీ, ఆ పాఠశాలు ప్రభుత్వ అనుమతు లతోనే నిర్వహిస్తున్నారా అని కొందుర్గు మండలంలోని విద్యాశాఖ అధికారి కిష్టారెడ్డి (ఎంఈవో)ని అడిగారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అను మతులకు దరఖాస్తు చేసుకున్నారు. మరో రెండు రోజుల్లో పరిమిషన్ రావచ్చు. ఈ త్వరలోనే వస్తాయని వొకల్తా తీసుకొని చెప్పడం గమనార్హం. అయినప్పటికీ ఆ పాఠశాలకు అనుమతులు రాలేదని ఎట్టకేలకు స్పష్టం చేశారు .

విద్యాశాఖ అధికారి కిష్టారెడ్డి (ఎంఈవో)

లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరుస్తాం

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సేవలను మరింత విస్తృత పరుస్తామని క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆమనగల్ పట్టణంలోని భవానీ గార్డెన్ లో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపులను, కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని సూచించారు. ఈ సంవత్సర కాలంలో అత్యధికంగా మెగా వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు. అదేవిధంగా అనేక రూపాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించి ఆమనగల్ క్లబ్ ను అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిపుతామన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామని వివరించారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. సమావేశంలో భాగంగా రాబోయే రోజుల్లో క్లబ్ చేపట్టబోయే సేవా కార్యక్రమాల కార్యాచరణ నివేదికలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ నాయకులు సందడి నరేందర్ రెడ్డి, జి.చెన్నకిషన్ రెడ్డి, రామ్ రెడ్డి, వి.దామోదర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మెన్ జూలూరి రమేష్, బండల రామచంద్రారెడ్డి, ఓంకారం, విష్ణు వాసు రెడ్డి, చంద్రశేఖర్, యాదయ్య, కే.రామ్ రెడ్డి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, సభ్యులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, రాంరెడ్డి, కొరివి వెంకటయ్య, శివరాం, కరుణాకర్ రెడ్డి, లింగయ్య, కండె సత్యం, శేఖర్ రెడ్డి, అంజిరెడ్డి, బిచ్చానాయక్, గంప శ్రీను, చేగూరి వెంకటేష్, ఉప్పల రాములు, పీఆర్‌వో పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి

- సీపీఐ నాయకులు బుద్ధుల జంగయ్య



నవతెలంగాణ-కొందుర్గు

మాహత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా పని చేసిన కూలీలకు పది వారాల పెండింగ్ కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొందుర్గు మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీఓ లాలయ్యకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతీ వారం ఉపాధి హామీ కూలీ లకు కూలి డబ్బులు వారి అకౌంట్‌లో జమచేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కొందుర్గ మండలంలోని ఉపాధి కూలీలకు 10 వారాలుగా పెడింగ్‌లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెలించాలని కోరారు. ఉపాధి హామీ చట్టానికి రూ. రెండు లక్షల 63 వేల కోట్లు నిధులు కేటాయించి, కూలీలకు 200 రోజులు పని కల్పించి, ప్రతి రోజూ రూ.600లు ఇవ్వాలన్నారు.అంతేకాకుండా పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి, టెంట్, తాగునీరు, వైద్య కిట్టు , రవాణా వంటి వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఎం. కృష్ణ, మండల కార్యదర్శి సీటీ చిన్న చంద్రయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సి. సురేష్ వ్యవసాయ కూలీలు వెంకటయ్య, కిష్టయ్య, రేణమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో డాక్యుమెంట్ రైటర్ షాప్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలో డాక్యుమెంట్ రైటర్ షాపును కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిపామేనా భీంభరత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి, శ్రీలక్ష్మీ నరసింహరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మైమూద్, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





మర్పల్లిలో బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-మర్పల్లి

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మర్పల్లి మండలంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. పార్టీ మండధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.





యువత స్వయం శక్తితోఎదగాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవతెలంగాణ-షాబాద్

యువత స్వయం శక్తితో ఎదిగి, మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో బుధవారం మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన జీఎంఆర్‌టీ పాయింట్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వయం శక్తితో ఆసక్తి కలిగిన రంగాల్లో రాణించాలన్నారు. నేడు చందన్‌వెల్లి, హైతాబాద్‌లో అనేక ఫ్యాక్టరీలు రావడంతో, ఇక్కడ ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయని వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యాపారాలు నిర్వహిస్తే మంచి లాభాలు పొందవచ్చుని సూచించారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. ఇక్కడి వనరులను, అవసరాలను దృష్టిలో పెట్టుకుని, యువత వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, గ్రామస్తులు కందివనం రామస్వామి, గడీల కిష్టయ్య, వడ్ల రాఘవ చారి పంతులు, రాంచందర్‌రావు, గుర్రం రమేష్, మిరంపల్లి వెంకటేష్, చిప్పలపల్లి నరహరి, డప్పెట శ్రీనివాస్, నరేష్, రాంచందర్, రాజమల్లు, అప్పలి కిష్టయ్య, కూతల నర్సింహులు, షాబాద్ వెంకటయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

- ఈఎం ఫౌండర్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్



నవతెలంగాణ-కొత్తూరు

ఈశ్వర మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈఎం ఫౌండర్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ ఉచితంగా షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మె ఈశ్వరయ్య జ్ఞాపకార్థంగా స్కూల్ పిల్లలకు ఉచితంగా షూ పంపిణీ చేసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, యువకులు, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కసిరెడ్డి సాయినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ యువనాయకులు కసిరెడ్డి సాయినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తన ఆత్మీయ మిత్రులతో కలిసి సాయినాథ్ రెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు జన్మదిన వేడుకల్లో పాల్గొని సాయినాథ్ రెడ్డికి పూలమాలలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మిత్రులతో కలిసి ఆయన పలు రకాల సేవా కార్యక్రమాలు చేపట్టారు. పుట్టిన రోజుకు గుర్తుగా మొక్కలు నాటి వాటికి కంచెలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోరటి శ్రీను, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు, అబ్దుల్ కలీం, శివ, బీఆర్ఎస్ తలకొండపలి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సయ్యద్ ఖలీల్, రూపం వెంకట్ రెడ్డి, అనంతుల సైదులు, మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్, కొండోజు మదన్ చారి, నాగిళ్ల లక్ష్మణ్, వడ్డేమోని శివ కుమార్, వడ్డే రాజశేఖర్, చల్లి చీమల సతీష్, వడ్డే రాజు, గోపి, భరత్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, కుమార్ గౌడ్, మనీ, గణేష్, రాజా, శ్రీకాంత్, చాంద్ పాషా, ప్రవీణ్, సుదర్శన్, అరుణ్, కొమ్ము ప్రసాద్, విక్టర్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల్లో తప్పిదాలను సరి చేయండి

- డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. చంద్రారెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్

ఉపాధ్యాయుల బదిలీలలో తప్పిదాలను సరి చేయండని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఉపాధ్యాయుల బదిలీల సమస్యలపై ఆయన మాట్లాడుతూ పదమూడేండ్ల తరువాత బదిలీలు జరుగుతున్న ఇంకా అన్యాయం జరుగుతుందన్నారు. వావికల అనే ఉపాధ్యాయురాలు ఎస్జీటీని తుంపల్లి గ్రామం, చౌదరీగూడ నుంచి పీఎస్ కొత్తూరుకు మార్చారు. కానీ కొత్తూరులో ఒకే కాళీ పోస్ట్ ఉండగా, ఇద్దరినీ బదిలీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. వరప్రసాద్ ఎస్జీటీ కొందుర్గు నుంచి ముందుగా రిలీవ్ అవ్వడంతో పీఎస్ కొత్తూరుకు కేటాయించి, ఉపాధ్యాయురాలును గూడూరుకు పంపడం సరైంది కాదన్నారు. గూడూరు గ్రామానికి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉపాధ్యాయురాలను బదిలీ చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | ఆగస్టు 15 2024 | www.navatelangana.com

షార్ట్ సర్క్యూట్ గురైన నిర్వాహకులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లో షాట్ సర్క్యూట్‌తో కిరాణ షాపు ధ్వంసమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కలసి ఘటనా స్థలానికి చేరుకుని, అగ్ని ప్రమాదానికి గురైన కిరాణా షాప్ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రమాద వివరాలను షాపు నిర్వాహకులను అడిగి తెలుసుకుని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలో కుటుంబ పోషణ కోసం, జీవనోపాధి కోసం, ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రమాదానికి గురైన కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయంగా రూ. 10వేలు అందజేసినట్టు పేర్కొన్నారు.

'విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన'

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించుకోవాలని కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లి వివేకా నంద నగర్ భాష్యం హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు ,పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ మాట్లాడుతూ.. మైనర్ బాలికలు, బాలురు వాహనాలు నడుపవద్దన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపవద్దనీ, అతివేగం ప్రమాద కరమన్నారు. ట్రాఫిక్ నిబంధనల గురించి, ట్రాఫిక్ సింబల్స్ చిహ్నాలు గుర్తించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి, లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మోకిలా, టంగుటూరు గ్రామాల్లో రోడ్లు అధ్వానం

- రోడ్డంతా బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు
- మూసి వాగు వంతెన నిర్మించాలి: గ్రామాల ప్రజలు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఇటీవల కురుస్తున్న వర్షాలకు మోకిలా, టంగుటూరు గ్రామాల్లో మధ్యలో ఉన్న రోడ్డు అంతా బురదమయంగా మారింది. దీంతో వాహనదారులకు, పాదాచారుల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయినప్పటికీ మూసి వాగు ఉండటం వల్ల రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయనీ, దీంతో ఆ దారి గుండా వెళ్లేం దుకు ప్రజలు జంకుతున్నారు. ఇటీవల పడుతున్న వర్షాలకు రోడ్డం తా బురదమయంగా ఉండటంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మూసి వాగు వంతెన నిర్మాణ పనులు పూర్తి చేస్తే, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఆ గ్రామాల రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రామన్నగూడ ప్రజలకు సేవ చేయడం అదృష్టం

- పెద్దోళ్ల దయాకర్
- పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో సంపూర్ణ బీమా మేళా



నవతెలంగాణ-చేవెళ్ల

రామన్నగూడ ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని పెద్దోళ్ల దయాకర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామంలో పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తపాలా శాఖ వారి సహకారంతో సంపూర్ణ బీమా మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ... గ్రామాన్ని సంపూర్ణ బీమా గ్రామంగా చేయడమే లక్ష్యమన్నారు. గ్రామంలో ఉన్నవారికి రూ. పది లక్షల వరకు బీమా పాలసీ దరఖాస్తు చేయించామన్నారు. అనంతరం తపాల శాఖ సిబ్బంది గ్రామస్తులకు బీమా కార్డులను అందజేశారు. గ్రామ అభివృద్ధికి తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని దయాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తపాలా సిబ్బంది పాల్గొన్నారు.



ఆమనగల్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేవైఎం నాయకులు ఆయా పాఠశాలల విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను నినదించారు. అంతకు ముందు స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, ఎస్ఐ వెంకటేష్, అసెంబ్లీ కో-కన్వీనర్ గోరటి నరసింహ, పార్లమెంటు కో-కన్వీనర్ రవి రాథోడ్, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్, కౌన్సిలర్ సుందారి శేఖర్, సీనియర్ నాయకులు నాగిళ్ళ బుచ్చయ్య, అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, కటికల శ్రీశైలం యాదవ్, నాగిళ్ళ సందీప్, వరికుప్పల శ్రీనివాస్, పద్మ ప్రశాంత్, చెక్కల సాయి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నక్షబాట ఇవ్వొచ్చు

- నాగన్‌పల్లి అసైన్డ్ భూమిలో రోడ్డు విషయం తప్పు లేకుంటే కలెక్టర్ నోటీసులు ఎందుకు ఇచ్చారు
- జీనియస్ కంపెనీ తప్పును కప్పిపుచ్చుకోవడానికి రైతులను ఉసిగొల్పింది
- అమాయక రైతులు జీనియస్ వలలోపడి నోటీసులు తీసుకోవాల్సి వస్తోంది
- అసైన్డ్ భూములకు ప్రమాదం వచ్చిపడింది
- రైతులు మోసపోవద్దు
- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



రైతులకు దారి ఇవ్వాల్సి వస్తే ప్రభుత్వం నక్ష ప్రకారం ఇవ్వాలి, కానీ జాతీయ రహదారి మాదిరిగా నిర్మాణాలు చేపట్టడం ఏంటీ అని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతుల పేరుతో జీనియస్ కంపెనీ ప్రభుత్వ భూమిని కొల్లగొట్టేందుకు యత్నిస్తోందన్నారు. బుధవారం భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల పరిధిలోని అనాజ్‌పూర్ రెవెన్యూ సర్వే నెంబర్ 281లో నాగన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 189లో ఉన్న అసైన్డ్, సీలింగ్ భూములలో రియల్ ఎస్టేట్ కంపెనీలు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాయని సీపీఐ(ఎం) బృందం పరిశీలించి.. 189 సర్వే నెంబర్‌లో రోడ్డు నిర్మాణాలపై కలెక్టర్ ఫిర్యాదులు చేసినట్టు తెలిపారు. కానీ జీనియస్ కంపెనీ ప్రతినిధులు రైతులను ఉసిగొల్పి మాట్లాడించినంత మాత్రన తప్పు.. ఒప్పు కాదన్నారు. రైతుల రోడ్డు ఇవ్వాల్సి వస్తే ప్రభుత్వ నక్ష ప్రకారం ఇవ్వొచ్చు.. జీనియస్ కంపెనీ చెప్పే మాటలు నిజం అయితే.. కలెక్టర్ అసైన్డ్ రైతులకు నోటీసులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. రైతులు తమ భూముల్లోకి వెళ్లేందుకు రోడ్లు వేసేంత ప్రేమ జీనియస్‌కు ఎందుకు కల్గిందని ఎద్దేవా చేశారు. ఒకవేళ రోడ్డు వేయాలనుకుంటే ప్రభుత్వ నక్ష ప్రకారం వేయాలి, కానీ ఔటర్ రింగ్ రోడ్ వైశాల్యంతో ఎందుకు వేయాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. రోడ్డు వేయడానికి రైతులను మధ్యపెట్టి భూములు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నిజంగానే ప్రయివేట్ భూములు కొనుగోలు చేసుకుంటే ఎవ్వరికీ అభ్యంతరం లేదని, ఆ రెండు సర్వే నెంబర్ల సేత్వార్, సప్లిమెంటరీ సేత్వార్లను రిజిస్టర్‌లను బహిరంగా పెట్టి చర్చించటం కోసం జీనియస్ కంపెనీ సిద్ధం కావాలని సవాల్ విసిరారు. రియల్టర్లు తప్పుడు పద్ధతిలో రోడ్డు నిర్మాణాలు చేపట్టడంతో రైతులు ప్రమాదంలో ఇరుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వ పీఓటీ కింద రైతుల నుంచి భూములు తీసుకుంటే రైతులకు నష్టపరిహారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెల్లించాల్సి ఉటుందని, రైతులు మార్కెట్ రేటుకు డిమాండ్ చేయాల్సి ఉందని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ కోరుతుందన్నారు.

కెనరా బ్యాంక్ వారి ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకోవాలి





- సైబర్ సెక్యూరిటీ ఏసీపీ అంజయ్య
- కడ్తాల్ లో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

కెనరా బ్యాంక్ వారు అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ సెక్యూరిటీ ఏసీపీ అంజయ్య విద్యార్థులకు సూచించారు. కడ్తాల్ మండలంలోని ఎంబీఏ గార్డెన్‌లో బుధవారం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్ షిప్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబర్ సెక్యూరిటీ ఏసీపీ అంజయ్య హాజరై మాట్లాడారు. కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత అందిచడం అభినందనీయమన్నారు. అంతకు ముందు కేనరా బ్యాంకు డీజీఎం సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత 11 సంవత్సరాలలో కెనరా బ్యాంక్ తరపున 95,245 మంది ఎస్సీ, ఎస్టీ బాలికలకు రూ.45 కోట్లు అందించినట్టు తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా 44,742 మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ.18 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. అందులో భాగంగా కడ్తాల్ కెనరా బ్యాంక్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న 11 బ్రాంచ్‌లకు సంబంధించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన 66 మంది ఎస్సీ, ఎస్టీ బాలికలకు ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున మొత్తం రూ.2.64 లక్షలు అందజేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ విజయ్ కుమార్, ఆయా బ్రాంచుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- పోలీసు సూపరింటెండెంట్ సాయి చైతన్య
- పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చేవెళ్ల

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని పోలీస్ సూపరింటెండెంట్ సాయి చైతన్య అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో చేపట్టిన మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ సూపరింటెండెంట్ సాయి చైతన్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులు ఉద్దేశించి సాయి చైతన్య మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలు వాడి, జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులంతా బంగారు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఆంటీ నార్కోటిక్ బ్యూరో డ్రగ్స్ నివారణపై తీసుకుంటున్న వివిధ చర్యల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డీన్ సత్యనారాయణ, కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ జోయా కళాశాల అధ్యాపకులు ఎంబీబీఎస్, ఎండి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నవతెలంగాణ-కొడంగల్



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ మండలం లోని చిట్లపల్లి, టేకుల కోడ్, హుసేన్ పూర్ గ్రామా పంచా యతీ భవనాలను కలెక్టర్ ప్రతిక్ జైన్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాతీలపై ప్రత్యేక దృష్టి సారించి, రూ. 20 లక్షల అంచనా వ్యయంతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేసి ప్రారంభించు కున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు గ్రామాలకు పట్టుగొమ్మలనీ, గ్రామ ప్రజలకు ఏ సమస్య ఎదురైనా గ్రామ పంచాయతీ భవనాలలో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం కొడంగల్ మున్సిపల్ పరిధిలో బాలాజీనగర్‌లో మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ ఫండ్ నుంచి రూ.70 లక్షల అంచనా వ్యయంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన స్థాపన చేశారు. కొడం గల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'అమ్మ ఆదర్శ పాఠశాల'ల్లో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఎంపీడీవో ఉషశ్రీ, ఆంజనేయులు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మురళిదర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

33
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి - వికారాబాద్
గురువారం | ఆగస్టు 15 2024 | www.navatelangana.com



నాగార్జున స్కూల్‌లో రాయదుర్గం లోనినాగార్జున హై స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విభిన్న వేశాధారణతో ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుందరి, కరస్పాండెంట్ భరత్ కుమార్ లు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులు, సుమారుగా 30 మందికి, రూ.10 లక్షల19,500 లు విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

'విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన'



నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఏర్పరచు కోవాలని కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లి వివేకా నందనగర్ భాష్యం హై స్కూల్ విద్యార్థినీ, విద్యా ర్థులకు, పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ మాట్లాడుతూ.. మైనర్ బాలికలు, బాలురు వాహనాలు నడుపవద్దని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని, అతివేగం ప్ర మాద కరమని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనల గురించి, ట్రాఫిక్ సిం బల్స్ చిహ్నాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చదువు పై శ్రద్ధ చూపించాలని, లక్ష్యాన్ని చేరుకోవాలంటే సమయున్ని సద్విని యోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ప్రి న్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'సీఎం సహాయానిధి నిరుపేదలకు వరం'



నవతెలంగాణ-బాలానగర్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన నాగరాజు తనయుడు రాజుకు ముఖ్యమంత్రి సహా య నిధి రూ. 60 వేల చెక్కును బుధవారం బాలాన గర్‌లోని పార్టీ కార్యా లయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ చెక్కును బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన నిరుపేదలు ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే ఆర్థిక సోమత లేని పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కింద రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు బండి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నారని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, రామారావు, మ గ్దూం, అరుణ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ నుంచి చీఫ్ సెక్రెటరీ శాంత కుమారి జిల్లా కలెక్టర్లతోపాటు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా వాటికి కారణమయ్యే దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ చేస్తూ మురికి నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలనీ, ఆహార పరిశుభ్రత లాంటి జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రజల్లో చైతన్యం కల్పించాలనీ, విషాయాలను ఇంటింటికీ తెలియజేయాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు రోజువారీగా సర్వే నిర్వహించి పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అత్యవసర పరిస్థితులను అనుగుణంగా అంబులెన్సులను, మందులను రాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధంగా ఉంచుకోవాలనీ, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికైనా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిశుభ్రత, ఆహార ఆరోగ్య విషయాలపై ప్రత్యేక మండల అధికారులను నియమించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అత్యవసరమైన ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి రోజువారీ సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా, డీఎం అండ్‌హెచ్‌ఓ రఘునాథ స్వామి, సంబంధిత జిల్లా అధికారులు తదితరలు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

- మల్కాజిగిరి ఎంపీ.ఈటల రాజేందర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయివేటు సంస్థలు అండగా నిలబడాలని మల్కా జిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నిర్వాహకు లకు సూచించారు. ఈ మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని మెట్టుకానీ గూడ గ్రామ సమీపంలో ప్రొప్రైటర్ శ్రీకాంత్ ఆధ్వర్యం లో.. టి.ఆర్.హెచ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఇండియా.. నూతన కంపెనీని ఆయనతో పాటు బీజేపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్ యాదవ్ స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిలు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కంపెనీలు పెట్టి నిరుద్యోగ ప్రజలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, చింతల్ డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ ,జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, మాణిక్ బంధుమిత్రులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకుంటాం





- గిరిజన బాలిక కేసులో ఏసీపీ ప్రకటన
- శంషాబాద్ ఏసీపీ కేఎస్ రావు



నవతెలంగాణ-శంషాబాద్

గిరిజన బాలికను లోబర్చుకొని లైంగిక దాడికి పాల్పడి అబార్షన్ చేయించిన నింది తునితో పాటు సహకరించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ శంషాబాద్ ఏసీపీ కెఎస్. రావు అన్నారు. మంగళవారం 13వ తేదీన లైంగిక దాడి ఘటనపై చేసిన ఫిర్యాదు పై కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. శంషాబాద్ మండలంలోని ఎర్రకుంట తండా గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ సమీపంలో ఉన్న జూకల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో కూలికి వెళ్ళేది. ఆమె కూలికి వెళ్ళని సమయంలో ఆమె 13 ఏండ్ల కూతురు కూడా అక్కడికి పనికి వచ్చేది. తల్లి పనికిరాని సమయంలో నిందితుడు కృష్ణారెడ్డి ఆ అమ్మాయికి మాయమాటలు చెప్పి కొన్ని నెలలుగా లైంగిక దాడి చేస్తున్నాడు. ఈ కారణంగా బాలిక గర్భం దాల్చింది. గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్ చేయించాలనీ ఆ బాలిక ఇంట్లో ఎవరికీ చెప్పలేదు. ప్లాన్‌లో భాగంగా కృష్ణారెడ్డి అతని తమ్ముడు బాలకృష్ణారెడ్డి మరో వ్యక్తితో కలిసి ఆ బాలికను కొత్తూరు శ్రీనివాస క్లినిక్ తీసుకువెళ్లి అబార్షన్ చేయించారు. ఈ విషయం ఆమె తల్లికి తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. నింది తులపై ఫోక్సోయాక్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమో దు చేశారు. ప్రమేయం ఉన్న ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని భజన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు.

పరారీలో డాక్టర్

బాలికకు గర్భవిచ్ఛిత్తి చేసిన కొత్తూరు శ్రీనివాస క్లినిక్ డాక్టర్ రంజిత్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఘటన విషయం తెలియడంతో రాత్రికి రాత్రి క్లినిక్ బోర్డ్ తొలగించి తాళం వేసి పరారయ్యాడు. ఈ అబార్షన్‌లో ఆయనకు మరో మహిళ సహకరించినట్లూ తెలిసింది. ఈ ఆయుర్వేదిక్ డాక్టర్ అలోపతి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లు పలు ఆరోపణలు వచ్చాయి. గతంలో వైద్యాధికారులు ఇతనికి నోటీసులు కూడా ఇచ్చారు. అయినా తీరు మార్చుకోలేదు

స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలి

- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మాదాపూర్ డివిజన్ హై టెక్ సిటీ వద్ద గల కల్చరల్ రిసోర్స్ ట్రెనింగ్ సెంటర్ లో మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, సంగీత్ నాటక్ అకాడమీ, దీపాంజలి స్కూల్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ కూచిపూడి వారి ఆధ్వర్యంలో నృత్యాలతో, డప్పు కాళాకారుల నృత్యాలతో ఎంతో ఘనంగా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అందరూ ముందుకు వస్తూ మన దేశ ఖ్యాతిని పెంచే విధంగా స్వచ్ఛందంగా నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. వికసిత్ భారత్ వైపుగా పరుగులు పెడుతున్న మన దేశ ప్రగతిలో అభివృద్ధిలో మనం కూడా భాగం కావాలని పిలుపునిచ్చారు, మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగించాలని ఆకాంక్షించారు.

ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం





- మారుతున్న కాలంతో పాటు మోసాలు, నేరాలు కూడా మారుతున్న వైనం
- ఎస్ఐ శంకర్

నవతెలంగాణ-యాలాల

ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్ఐ శంకర్ అన్నారు. ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం యాలాల మండల పరిధిలోని బెన్నూరు గ్రామంలో విద్యార్థులకు, ప్రజలకు , కళాబృందంతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ... విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోలీసుల విధులతోపాటు, చట్టాలపై అవగాహన కల్పించినట్టు వెల్లడించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ పిల్లల్లో మరీ ముఖ్యంగా టీనేజీ పిల్లల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. టెక్నాలజీ తప్పనిసరి అంటూ తల్లిదండ్రులు కూడా పిల్లలకు స్మార్ట్‌పోన్ ఇస్తున్నారనీ, దీంతో పిల్లలు పక్కదారి పడుతున్నట్టు కేంద్ర హోం శాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ విభాగం గుర్తించిందన్నారు. స్మార్ట్ ఫోన్లు వాడుతున్న 10 నుంచి 16 ఏండ్ల పిల్లలు ఫోన్ ఫర్ సైట్లు సైబర్ నెరవేల్లో చిక్కుకుంటున్నారని అధ్యయనాల్లో వెలుడైందనీ, ఇది ఆందోళనకర పరిణామన్నారు. అన్ని రాష్ట్రాల్లోని పోలీస్ శాఖలు సైబర్ నేరాల నియంత్రణపై తప్పనిసరిగా టీనేజీ విద్యార్థులకు అవగాహన కల్పించాలని కేంద్రం ఆదేశిందన్నారు. స్మార్ట్‌పోన్లు సైబర్ నేరాలపై ప్రత్యేకంగా ఎనిమిది తొమ్మిది 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేసి క్లాసులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నెట్ ఇంటా వీరకొద్దీ యాప్స్ అందుబాటులోకి రావడంతో టీనేజీ విద్యార్థులు ఏది పడితే ఆ యాప్‌ను వినియోగించకుండా ఉండేందుకు ప్రత్యేకంగా చైతన్యం, ఆ యాప్‌తో లాభం కంటే నష్టం ఎక్కువ జరుగుతుందన్నారు. గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో, వృద్ధ తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని తదితర అంశాలపై పాఠాలు, సైబర్ క్రైమ్స్ నాటికల ద్వారా పరీక్షిస్తూ 1930 సైబర్ టోల్ నెంబర్ గురించి ప్రజలకు వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పోలీస్ కళాశాత బృందం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురురాజ్ జోషి, మైపాల్ యాదవ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధే లక్ష్యం



- కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పొన్నావోయిన కుటుంబం చేయూత
- విద్యార్థులందరికీ షూ పంపిణీ

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పొన్నవోయిన కుటుంబం చేయూతనందించింది. బుధవారం పాఠశాలలో విద్యార్థులందరికీ పొన్నవోయిన రవి, కృపల కుమార్తె మౌనిక రెడ్డి సహకారంతో ఉచితంగా షూలు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. పేద విద్యార్థులంతా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. జ్ఞానంతో ప్రపంచాన్ని జయించవచ్చని గుర్తు చేశారు. సమాజంలో విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలిగి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పొన్నవోయిన కుటుంబ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జననివాసాల నడుమ సెల్‌ఫోన్ టవర్లు ఏర్పాటు చేయొద్దు



- బండ్లగూడ కమిషనర్‌కు వినతి
- డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

జననివాసాల నడుమ ఆరోగ్యానికి హాని కలిగించే సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి కోరారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్ షాకోట్ 16వ వార్డు శాంతినగర్ కాలనీవాసుల తరఫున కమిషనర్ శరత్ చంద్రకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న జననివాసాలు పట్టణ జనాభా, కాలనీల విస్తరణ ప్రాంతాలలో ప్రజలకు హాని కలిగించే సెల్ ఫోన్ టవర్లను ఏర్పాటు చేయవద్దని కోరారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వ్యాపారాల కోసం జన నివాసాల భవనాలపైన సెల్ఫోన్ టవర్లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. సెల్ ఫోన్ కవర్ల ఏర్పాటుతో రేడియో ప్రభావం వ్యక్తులపై పడి ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అందుకు చిన్నారులకు చెవి వినికిడి సమస్య వచ్చే ప్రమాదం ఉందన్నారు. వృద్ధులకు ఊపిరితిత్తులు, గుండె, కంటి చూపు వివిధ సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందన్నారు. జనాల నివాసాల భవనాల పైన సెల్ఫోన్ టవర్లను ఏర్పాటు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సెల్ ఫోన్ టవర్ల ఏర్పాటుతో కొంతమంది బడా నేతలు వ్యాపార మార్గాలకు అలవాటు పడుతున్నట్లు ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం మేలు కోసం కార్పొరేషన్ అధికారులు సెల్ ఫోన్ టవర్లను ఏర్పాటు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ సెల్ఫోన్ టవర్లను ఏర్పాటు చేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ నాగేష్ నాయుడు కోటేశ్వర్ రెడ్డి మహేష్ మహేందర్ రెడ్డి తదితరులు కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

కొత్తూరు ఆయుర్వేదిక్ డాక్టర్ రంజిత్‌పై కేసు నమోదు

- ఫోక్సో, ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి
- దళిత, గిరిజన సంఘాలు



నవతెలంగాణ-కొత్తూరు

మైనర్‌కు అబార్షన్ చేసిన ఘటనలో కొత్తూరుకు చెందిన ఆయుర్వేదిక్ డాక్టర్ రంజిత్ తన క్లినిక్‌ను మూసివేసి పరారయ్యాడు. మండలంలో ఎర్రగుంట తండాకు చెందిన బాలిక పై అత్యాచారం చేసిన జూకల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డిపై ఫోక్సో ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదైన ఘటన పాఠకులకు తెలిసిందే... ఈ ఘటనలో బాధిత బాలికను కొత్తూరు పట్టణంలోని శ్రీనివాస క్లినిక్‌లో నిందితుని సోదరులు అబార్షన్ చేయించారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో నిందితుడు డాక్టర్ రంజిత్ పై కూడా శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో విషయం తెలిసిన డాక్టర్ రంజిత్ రాత్రికి రాత్రి క్లినిక్ బోర్డు తీసేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యాడు. పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు.

డాక్టర్ రంజిత్ పై ఫోక్సో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి- దళిత, గిరిజన సంఘాలు.

బాలికకు అబార్షన్ చేసిన కొత్తూరు పట్టణానికి చెందిన డాక్టర్ రంజిత్ పై ఫోక్సో, ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ముస్తాబు

- నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ముస్తాబైంది. ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరేయ నున్నారు. అనంతరం ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులను ప్రధానం చేయనున్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు.